స్వరాష్ట్ర కలను సాకారం చేసిన మహోన్నత వ్యక్తి సోనియా గాంధీ




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

భావితరాల స్ఫూర్తి దాత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 346 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- మంగళవారం 10 డిసెంబర్ 2024




- తల్లికి కిరీటం ఉంటుందని ఎక్కడా చూడలేదు
- సమ్మక్క-సారలమ్మ, చాకలి ఐలమ్మల స్ఫూర్తి
- అందరితో చర్చించి.. తల్లి విగ్రహానికి రూపకల్పన
- రాజకీయాలు మాని విగ్రహావిష్కరణలో పాల్గొనాలి
- ఇకనుంచి డిసెంబర్ 9ననే తెలంగాణ ఆవిర్భావం
- తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ 9న జరిగింది
- తెలంగాణ అంటే ఒక్క కుటుంబ వ్యవహారం కాదు
- తెలంగాణ కోసం ఎందరో పోరాటాలు..మరెందరో ఆత్మబలిదానాలు
- అసెంబ్లీలో కీలక ప్రకటన చేసిన సిఎం రేవంత్ రెడ్డి

# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం, తెలంగాణ తల్లి

**హైదరాబాద్,9(పిసిడబ్ల్యూ న్యూస్):** డిసెంబర్ 9 తెలం గాణకు పర్వదినం అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2009లో అదే రోజు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన వచ్చిందని గుర్తు చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభంలో ఆయన సభలో తెలంగాణ ఏర్పాటు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై మాట్లా డారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షను సోనియా గాంధీ నెరవేర్చా రన్నారు. సోనియా లేకుంటే తెలంగాణ ఏర్పాటు అయ్యేదా అని అన్నారు. రాష్ట్ర ప్రజలు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసేలా చేశారని చెప్పారు. 'నా తెలంగాణ.. కోటి రతనాల వీణ' అన్న దాశరథి మాటలు నిత్యసత్యమని పేర్కొన్నారు అందుకే ఇకముందు డిసెంబర్ 9న తెలంగాణ ఉత్సవాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఉదయం 10:30 గంటలకు శాసనసభ, శాసన మండలి ఉభయ సభలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో కీలక ప్రకటన చేశారు. తెలంగాణ తల్లిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను గట్టిగా తిప్పి కొట్టాలని ముఖ్యమంత్రి అన్నారు. 'తెలంగాణ తల్లి వేరు, దేవత వేరు. ఏ తల్లికి కిరీటం ఉండదు. దేవతలకు మాత్రమే కిరీటం ఉంటుంది.. ప్రభుత్వం ఆవిష్కరిస్తున్నది తెలంగాణ తల్లి విగ్రహాన్ని. తెలంగాణ గ్రామ దేవత పోచమ్మకు కిరీటం ఉంటుందా. ఈ విషయాన్ని జనాలకు వివరించాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో




## మళ్లీ రాజ్యసభకు ఆర్.కృష్ణయ్య

**- రాజ్యసభకు నామినేటెడ్ చేసిన బీజేపీ పార్టీ**

**హైదరాబాద్,డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీసీ ఉద్యమ నాయకుడు ఆర్ కృష్ణయ్యకు మళ్లీ రాజ్యసభ పదవి వరించింది. భారతీయ జనతా పార్టీ ఆర్ కృష్ణయ్యను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రాజ్యసభకు నామినేట్ చేసింది. ఈ క్రమంలో ఆర్ కృష్ణయ్య మంగళవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. మళ్లీ రాజ్యసభ పదవి వరించడంతో ఆర్ కృష్ణయ్యకు బీసీ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికైన కృష్ణయ్య తన పదవీకాలం మరో నాలుగేండ్లపాటు ఉండగానే తన పదవికి ఈ ఏడాది సెప్టెంబర్ నెలలో రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఇక 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఎల్బీ నగర్ నియోజకవర్గం నుంచి టీడీపీ తరఫున పోటీ చేసి గెలుపొందారు. అనేక బీసీ ఉద్యమాలకు నాయకత్వం వహించారు. బీసీల రిజర్వేషన్లు, వారి అభివృద్ధి కోసం అనేక పోరాటాలు నిర్వహించారు.

# దొంగలతో రేవంత్ దోస్తీ

- అసెంబ్లీకి వెళ్తే అడుకోవల్సిన అవసరం ఏమిటి
- రాహుల్ గాంధీ అదానీని వ్యతిరేకిస్తే
- ప్రాణాలకు తెగించి రాష్ట్రం సాధించిన మహోన్నతుడు కేసీఆర్
- రేవంత్ సపోర్టు చేస్తాడా..?
- అసెంబ్లీలో రేవంత్ అక్రమాలను ఎండగడతాం : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** దొంగ లతో సీఎం రేవంత్‌రెడ్డి దోస్తీ చేస్తున్నాడని, అదానీ, రేవంత్ రెడ్డి ఒక్కటై తెలంగాణ ప్రజాలతో ఆడుతున్న నాటకాన్ని బయటపెడు తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అదానీ పట్ల కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తున్నదని విమర్శించారు. అదానీ, రేవంత్ దోస్తానాను శాసనసభ వేదికగా ఎండగడతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చేసిన దుర్మార్గపు ఆలోచనను ప్రజలకు వివరిస్తామ న్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరులకు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళు లు అర్పించారు. అమరులకు జోహార్.. వీరులకు జోహార్ అంటూ పాటపాడారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. "రాష్ట్ర సాధనలో భాగంగా పదవీ త్యాగంతో బీఆర్ఎస్ పార్టీ ప్రారంభమైందన్నారు.

వివరాలు 2లో

## ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

- నేటితో ముగియనున్న శక్తికాంత దాస్ పదవీకాలం



**న్యూఢిల్లీ, 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నూతన గవర్నర్ గా సంజయ్ మల్హోత్రా నియమితులయ్యారు. ఇప్పటివరకు ఆర్బీఐ గవర్నర్ గా బాధ్యతలు నిర్వర్తించిన శక్తికాంత దాస్ స్థానాన్ని సంజయ్ మల్హోత్రా భర్తీ చేయనున్నారు. శక్తికాంత దాస్ ఆర్బీఐ గవర్నర్‌గా 2018

వివరాలు 2లో




## రెండో జాబితాను విడుదల చేసిన ఆప్‌పార్టీ

**న్యూఢిల్లీ,9(పిసిడబ్ల్యూ న్యూస్):** వచ్చే ఏడాది ఫిబ్రవరి లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఆమ్ ఆద్మీ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తోంది. ఇప్పటికే 11 మందితో తొలి జాబితాను రిలీజ్ చేసిన అధికార ఆప్.. తాజాగా 20 మంది అభ్యర్థులతో రెండో జాబితాను కూడా విడుదల చేసింది. ఇక ఈ లిస్ట్‌లో మాజీ ఉపముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా పేరు ఉంది. ఆయన ఈసారి పట్పర్‌గంజ్ అసెంబ్లీ స్థానం నుంచి కాకుం డా.. జంగ్‌పురా నుంచి బరిలోకి దిగనున్నారు. ఇక ఇటీవలే ఆప్‌లో చేరిన ఉపాధ్యాయుడు అవధ్ ఓజాకు పట్పర్‌గంజ్ స్థానాన్ని కేటాయించారు. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలు ఉన్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ 70 స్థానాల్లో 62 స్థానాలను గెలుచుకున్న విషయం తెలిసిందే.

# భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రమేయం

- కశ్మీర్‌ను ప్రవృతిరేఖ ఫౌండేషన్‌తో కాంగ్రెస్‌కు సంబంధాలు
- జార్జ్ సోరోస్‌తో సోనియా గాంధీకి సంబంధాలు
- కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేసిన బీజేపీ



**న్యూఢిల్లీ,డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోనియా గాంధీలపై కేంద్రంలోని అధికార బీజేపీ సంచలన ఆరోప ణలు చేసింది. అమెరికాకు చెందిన జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ఆర్థిక సాయం అందిస్తున్న గ్రూపుతో సంబంధాలు ఉన్నాయని ఆరోపణాస్త్రాలు సంధించింది. భారత్ నుంచి కశ్మీర్‌ను వేరు చేయాలనే ఆలోచనలకు ఆ సంస్థ మద్దతిస్తోందని, సోరోస్ ఫౌండేషన్‌తో కాంగ్రెస్ సంబంధాలు పెట్టుకోవడం భారతదేశ అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రభావాన్ని చూపు తోందని బీజేపీ అభివర్ణించింది. దేశాన్ని అస్థిర పరచాలనుకునే సంస్థలకు కాంగ్రెస్ మద్దతి స్తోందని వ్యాఖ్యానించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా బీజేపీ ఆదివారం వరుసగా పోస్టులు పెట్టింది. ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్‌కు (ఫోరమ్ ఆఫ్ డెమోక్రటిక్ లీడర్స్ ఇన్ ఆసియా పసిఫిక్) కో-ప్రెసిడెంట్‌గా ఉన్న సోనియా గాంధీ.. జార్జ్ సోరోస్ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం పొందే సంస్థతో సంబంధాలు పెట్టుకున్నారని బీజేపీ ఆరోపించింది. కశ్మీర్‌ను ప్రత్యేకంగా పరిగణిస్తున్నట్టు ఎఫ్‌డీఎల్-ఏపీ ఫౌండేషన్ ఇదివరకే స్పష్టమైన అభిప్రాయాన్ని తెలిపిందని పేర్కొంది. రాజీవ్ గాంధీ ఫౌండేషన్‌కు సోనియా గాంధీ అధ్యక్షురాలిగా కొనసాగుతుండడంతో జార్జ్ సోరోస్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యానికి దారితీసిందని బీజేపీ పేర్కొంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థను నాశనం చేయడానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేందుకు దేశంలో విపక్ష పార్టీతో సోరోస్ ఫౌండేషన్, మీడియా పోర్టల్ ఓసీసీఆర్ఫ్ జతకట్టాయని ఎంపీ నిషికాంత్ దూబే అన్నారు.లోక్‌సభలో ప్రతిపక్ష నేత

వివరాలు 2లో

# సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండే...

- తెలంగాణ తల్లి ఒక వ్యక్తికి.. ఒక కుటుంబానికి పరిమితం కాదు - మంత్రి పొన్నం ప్రభాకర్




## విగ్రహంపై కావాలనే కొందరు రాజకీయం

- పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్



# ఫాక్ట్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు దోమతెరల పంపిణీ





**పరకాల, డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):**పరకాల పట్టణంలోని అరుణ ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా ఫాక్ట్ కంపెనీ వరంగల్ జోనల్ మేనేజర్ బి. శివేంద్ర కుమార్ దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఫాక్ట్ ఎరువులు 1947లో ఉద్యోగ మండల్ లో ఉత్పత్తిని ప్రారంభించారని ప్రస్తుతం 20-20-0-13, ఎం ఓ పి 15-15-15, అమోనియా వంటి ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జోనల్ మేనేజర్ బి. శివేంద్ర కుమార్, అసిస్టెంట్ మేనేజర్ వి. విష్ణువర్ధన్ రెడ్డి, అరుణ ఫెర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ యజమాని గందె వెంకటెశ్వర్లు , డీలర్ ఆనందం, రైతులు దగ్గు విజ్జన్ రావు, సుమారు 70 మంది వరకు పాల్గొన్నారు.

# ఆర్బీఐ కొత్త గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా

(మొదటి పేజీ తరువాయి)

12న బాధ్యతలు చేపట్టారు. ఆయన మూడేళ్ల పదవీకాలం పూర్తయినప్పటికీ, మరికొన్నాళ్ల పాటు పదవీకాలం పొడిగించారు. పొడిగించిన పదవీకాలం రేపు డిసెంబరు 10తో ముగియనుంది. శక్తికాంత దాస్ స్థానంలో ఆర్బీఐ పగ్గాలు అందుకోబోతున్న సంజయ్ మల్హోత్రా పదవీకాలం బుధవారం ప్రారంభం కానుంది. ఆయన ఈ పదవిలో మూడేళ్ల పాటు కొన సాగుతారు. కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ ఈ మేరకు ఆమోద ముద్ర వేసింది. సంజయ్ మల్హోత్రా రిజర్వ్ బ్యాంకుకు 26వ గవర్నర్‌గా సేవలు అందించనున్నారు. సంజయ్ మల్హోత్రా ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖలో రెవెన్యూ కార్యదర్శిగా ఉన్నారు. ఆయన 1990 బ్యాచ్ రాజస్థాన్ క్యాడర్ ఐఏఎస్ అధికారి. ఆయన ఐఐటీ కాన్పూర్ నుంచి కంప్యూటర్ సైన్స్ లో ఇంజినీరింగ్ పట్టా పుచ్చుకున్నారు. అమెరికాలోని ప్రఖ్యాత ప్రిన్స్ టన్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ సబ్జెక్టులో మాస్టర్స్ డిగ్రీ అందుకున్నారు. సివిల్స్ రాసి ఐఏఎస్ అయిన సంజయ్ మల్హోత్రా... తన 33 ఏళ్ల కెరీర్ లో విద్యుత్, ఆర్థిక, పన్నులు, సమాచార సాంకేతికత, గనుల శాఖలో విధులు నిర్వరించారు.

# భారత అంతర్గత వ్యవహారాల్లో విదేశీ సంస్థల ప్రమేయం

(మొదటి పేజీ తరువాయి)

రాహుల్ గాంధీని తాను 10 ప్రశ్నలు అడుగుతానని నిషికాంత్ దూబే చెప్పారు. జార్జ్ సోరోస్ తనకు పాత స్నేహితుడని కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ బహిరంగంగా అంగీకరించారని, గమనించాల్సిన విషయమని వ్యాఖ్యానించారు.

# మూడ్రోజుల పాటు జైపూర్, ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

**హైదరాబాద్,డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూడు రోజుల పాటు జైపూర్, ఢిల్లీలో పర్యటిం చనున్నారు. 11 నుంచి 13 వరకు మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి ఇతర రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. మొదట వ్యక్తి గత పనుల నిమిత్తం రాజస్థాన్‌లోని జైపూర్ వెళ్ళనున్నారు. ఆ తర్వాత రెండు రోజులు ఢిల్లీలో పర్యటిస్తారు. ఢిల్లీలో తెలం గాణకు సంబంధించిన అంశాలపై వివిధ శాఖల మంత్రులు, అధికారులతో చర్చిస్తారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానంతోనూ ఆయన సమావేశమవుతారు. కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పోస్టుల భర్తీ తదితర అంశాలపై ఢిల్లీ పెద్దలతో చర్చించనున్నారు. అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 16వ తేదీ వరకు వాయిదా పడ్డాయి. పీసీసీ అధ్యక్షుడు, ఇతర ముఖ్యనేతలు కూడా ముఖ్యమంత్రితో ఢిల్లీకి వెళ్లే అవకాశముంది.



# సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిరూపం, తెలంగాణ తల్లి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు.అసెంబ్లీలో తెలంగాణ తల్లిపై చర్చకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంపై అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన చేశారు.'సంస్కృతికి ప్రతిరూపమే తెలంగాణ తల్లి. 4కోట్ల ప్రజలను ఏకం చేసి నడిపించిన తల్లి తెలంగాణ తల్లి. అలాంటి తల్లి రూపాలు ఇప్పటికే జన బాహుళ్యంలో ఉన్నాయి. వాటికి ఇప్పటికీ అధికారికంగా గుర్తింపు లేదు. మన సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టి పడేలా తెలంగాణ తల్లిని రూపొందించాం. చరిత్రకు దర్పంగా పీఠాన్ని రూపొందించాం. తెలంగాణ తల్లిని ఈ రోజు సచివాలయంలో ఆవిష్కరిస్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.భూ ప్రపంచంలో ఏ జాతికైనా గుర్తింపు.. ఆ జాతి అస్తిత్వమే అని చెప్పారు. అస్తిత్వానికి మూలం సంస్కృతి.. సంస్కృతికి ప్రతిరూపమే తల్లి అని వివరించారు. 'స్వరాష్ట్ర పోరాట ప్రస్థానంలో సకల జనులను ఐక్యం చేసింది తెలంగాణ తల్లి అని,. తెలంగాణ జాతి భావనకు జీవం పోసింది. నిరంతరం చైతన్యపరిచి లక్ష్యసాధన వైపు నడిపిందని గుర్తు చేశారు. తెలంగాణ తల్లి స్వరూపానికి అధికారిక గుర్తింపు లేదు. ప్రజాపోరాటాలకు ఊపిరి పోసుకున్న మాతృమూర్తిని గౌరవించుకునేందుకు నిర్ణయించాం.సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తెలంగాణ తల్లి అంటే భావన మాత్రమే కాదు.. 4 కోట్ల బిడ్డల భావోద్వేగం. ప్రజల మనోఫలకాల్లో నిలిచిన రూపాన్ని సచివాలయ ప్రాంగణంలో ఆవిష్కరించుకుంటున్నాం. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకుని విగ్రహానికి రూపకల్పన చేశాం అని తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై ప్రకటన చేశారు. తెలంగాణ తల్లి విగ్రహ రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతు లను పరిగణనలోకి తీసుకున్నాం. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టుబొట్టుతో తీర్చిదిద్దాం. గుండుపూస లు, హారం, ముక్కుపుడకను పొందుపర్చాం. ఆకుపచ్చ చీర, కడియాలు, మెట్టెలతో పాటు చాకలి ఐలమ్మ, సమ్మక్క-సారక్క పోరాట స్ఫూర్తితో తెలంగాణ తల్లి రూపకల్పన చేశాం. సంప్రదాయ పంటలైన వరి, జొన్న, సజ్జలు, మొక్కజొన్నలు ఆ తల్లి చేతిలో కనిపించేలా ఏర్పాటు చేశాం. చరిత్రకు దర్పణంగా నిలుచున్న విగ్రహాన్ని రూపొందించాం. ఉద్యమాలు, ఆత్మ బలిదానాలకు సంకేతంగా పీఠంలో పిడికళ్లను పొందుపరిచాం' అని రేవంత్‌రెడ్డి వివరించారు. 'తెలంగాణ సమాజం ఆరు దశాబ్దాలు పోరాటం చేసింది. ఓయూ, కేయూ కీలక భూమిక పోషించాయి. సామాజిక బాధ్యతతో విద్యార్థులు ఉద్యమ బాట పట్టారు. శ్రీకాంతాచారి వంటి చాలా మంది విద్యార్థులు అమరులయ్యారు. ఉద్యమాన్ని గౌరవించి డిసెంబర్ 9న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసింది. అందుకే ప్రతి ఏడాది డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహిస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ ప్రతిరూపమే అధికారికంగా లేదు. అందరితో చర్చించి తెలంగాణ తల్లి రూపంపై నిర్ణయం తీసుకున్నాం. దేవతలా ఉండాలా లేక మన ఇంట్లో తల్లిలా ఉండాలా అనే చర్చ జరిగింది. తల్లి ప్రతిరూపమే పెట్టుకోవాలనే అభిప్రాయం వచ్చింది. అందుకే ఈ రోజు బహుజన తల్లిని ఆవిష్కరిస్తున్నాం. కొందరికి ఇది నచ్చలేదు. ఒక కుటుంబం, ఒక వ్యక్తి తెలంగాణ అనే భావన మంచిది కాదు. ఈ ఒక్కరోజు రాజకీయాలు పక్కన పెడదాం. రేపటి నుంచి రాజకీయ అంశాలు ప్రస్తావిద్దాం. సాయంత్రం 6గంటల ప్రాంతంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు బీఆర్ఎస్ అధినేత,. మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కమ్యూనిస్టు నేతలను ఆహ్వానిస్తున్నాం. అందరూ విగ్రహావిష్కరణకు హాజరు కావాలి' అని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

# దొంగలతో రేవంత్ దోస్తీ

(మొదటి పేజీ తరువాయి)

ప్రాణ త్యాగానికి కూడా సిద్ధపడిన తెలంగాణ మహానాయకుడు కేసీఆర్ అని అన్నారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ దీక్షకు దిగి దేశ రాజకీయ వ్యవస్థను మెడలు వంచిన రోజు, తెలంగాణ ప్రజా కదలికలతో ఢిల్లీ పాలకుల గుండెల్లో గుబులు పుట్టినరోజు డిసెంబర్ 9. దీక్ష ఫలవంతమైన డిసెంబర్ 9న దీక్షా విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరులకు ఘనంగా నివాళులు అర్పించామని, కాంగ్రెస్ పార్టీ చేసిన దుర్మార్గపు ఆలోచనను ప్రజలకు వివరిస్తామన తెలిపారు. దేశ వ్యాప్తంగా అదానీ మంచివాడు కాదని కాంగ్రెస్ పార్టీ ప్రచారం చేస్తున్నదని, కానీ రాష్ట్రంలో మాత్రం అదానీతో రేవంత్ రెడ్డి అలయ్ బలయ్ తీసుకుంటున్నాడని ఆరోపించారు. రాహుల్ గాంధీ అదానీపై ఇతర రాష్ట్రాల్లో దుర్మార్గపు ప్రచారం చేస్తుంటే ఇక్కడమాత్రం మంచివాడని అన్నట్లుగా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. అదానీ, రేవంత్ ఒక్కటై తెలంగాణ ప్రజానికంతో ఆడుతున్న నాటకాన్ని బయటపెడతామనన్నారు. గురుకుల, లగచర్లలో గిరిజనుల నుంచి బలవంతంగా భూములు లాక్కొంటున్న విధానాన్ని, రైతన్నల సమస్యలు, నెరవేరని గ్యారంటీలు, 420 హామీలను తుంగలో తొక్కిన విధానాన్ని, రాష్ట్రంలో నెలకొన్న ప్రతి సమస్యను అసెంబ్లీలో చర్చకు పట్టుబడతామని తెలిపారు. తెలంగాణ అస్తిత్వంపై జరుగుతున్న దాడిని, ముఖ్యంగా తెలంగాణ తల్లిని మారుస్తానంటున్న రేవంత్ రెడ్డి దుర్మార్గపు ఆలోచనను నిరసిస్తూ తెలంగాణ ప్రజల ఆర్తిని రెండు సభల్లో వినిపిస్తామని కేటీఆర్ పేర్కొన్నారు.

# సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండే...

● తెలంగాణ తల్లి ఒక వ్యక్తికి.. ఒక కుటుంబానికి పరిమితం కాదు: మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోనియాగాంధీ లేకుంటే తెలంగాణ రాకపోతుండేనని.. మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. డిసెంబర్ 9న తెలంగాణా ఏర్పాటు ప్రకటించిన సందర్భంగా సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణ చిహ్నం చర్చ జరుగుతుందని.. తెలంగాణకు అధికారిక గేయం లేదు.. తెలంగాణ సెంటిమెంట్‌కి అనుగుణంగా తమ ప్రభుత్వం రాగానే రాష్ట్ర గీతాన్ని అధికారికంగా ఏర్పాటు చేశామని పొన్నం ప్రభాకర్ వివరించారు. 'తెలంగాణ తల్లి విగ్రహం ఎక్కడ అధికారికంగా లేదు. అది ఒక పార్టీకి సంబంధించిన అప్లికెటెడ్ తప్పు.. రాష్ట్ర అధికారిక విగ్రహం కాదు. ఈరోజు అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ఆవిష్కరించుకుంటున్నం. తెలంగాణకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేసుకుంటున్నాం. ఒక వ్యక్తికి, ఒక కుటుంబానికి పరిమితం కాదు తెలంగాణ తల్లి' అని పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. '10 సంవత్సరాల్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ఎందుకు ఏర్పాటు చేయలేదు. ప్రతి జిల్లా కేంద్రాల్లో కలెక్టరేట్లలో, పోలీస్ కార్యాలయాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలు ఏర్పాటు చేయాలి. ప్రతి సంవత్సరం డిసెంబర్ 9 తెలంగాణ తల్లి ఆవిర్భావ దినోత్సవం జరుపుకుందాం. తెలంగాణ ఏర్పడడానికి సోనియా గాంధీ కారణం. రాజకీయాలకు అతీతంగా ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు' అని మంత్రి వివరించారు. 'తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన వారికి ఈ సభ నుండి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నం. రాజకీయంగా తెలంగాణ అంశాన్ని 10 సంవత్సరాలు చూశాం. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయలేదు. గత 10 సంవత్సరాలుగా ఉద్యోగులను ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగ నాయకులు పదవి విరమణ కాగానే వారికి పదవులు ఇస్తే.. వారు అనుకూలంగా ఉంటారేమో.. కానీ ఉద్యోగులు ఇబ్బందులు పడ్డారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయడానికి ఒక కమిటీ వేశారు. అందులో ఒక నిర్ణయం తీసుకున్నాం' అని పొన్నం వ్యాఖ్యానించారు. 'లోకాలిటీ సమస్య ఉంది. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారం చేస్తం. ఖమ్మం జిల్లాలో వరదలతో చాలా ప్రాంతాలు మునిగి రూ.10 వేల కోట్ల నష్టం జరిగితే.. ముష్టి రూ.400 కోట్లు ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా నిధులు తెచ్చుకునేలా ఉండాలి. ఉద్యమ ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తల్లి సేవ చేసుకోవాలి. తెలంగాణ తల్లి రూపంలో రాచరికపు పాలన లేకుండా చూశాం. ఒకవైపు అభయ హస్తం.. మరోవైపు పచ్చని పాడి పంటల పచ్చదనం.. ఇది అభివృద్ధికి నిదర్శనం. కిరీటాలు లేకుండా..గ్రామాల్లో కనిపించే గ్రామ వనితలాగా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది' అని పొన్నం వివరించారు.'తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉండేలా విగ్రహ ఏర్పాటు ఉంటుంది. అందరి ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఎన్నో హామీలు అమలు చేశాం. 55 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేశాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్.. ఇలా ఎన్నో పథకాలు అమలు చేశాం. ఒకటో తారీఖు జీతాలు వస్తున్నాయి' అని మంత్రి వెల్లడించారు.

# స్వలాభం కోసం తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చడం బాధాకరం

● రేవంత్ దుశ్చర్యకు తెలంగాణ కన్నీళ్లు

● ఉద్యమతల్లిని కాంగ్రెస్ తల్లిగా మార్చారు : ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్,డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ తల్లి రూపురేఖల్ని మార్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించడం దురదృష్టకరమన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ దుశ్చర్యకు తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతుందని తెలిపారు. ఉద్యమ తల్లిని నేడు కాంగ్రెస్ తల్లిగా మార్చారని విమర్శించారు. రాజీవ్ గాంధీ విగ్రహాన్ని రహదారిలో ఏర్పాటు చేసి.. తెలంగాణ తల్లి అని చెబుతున్న విగ్రహాన్ని చెరసాలలో ఏర్పాటు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ తల్లిని తాము తిరస్కరిస్తున్నామని వెల్లడించారు. కోట్లాది మంది తెలంగాణ బిడ్డల్లో స్ఫూర్తి నింపిన తెలంగాణ తల్లి రూపురేఖలను మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బతుకమ్మతో పువ్వులను పూజించే సంస్కృతి తెలంగాణలో తప్ప ప్రపంచంలో మరెక్కడా లేదని తెలిపారు. తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారని మండిపడ్డారు. బతుకమ్మను మాయం చేయడం దురదృష్టకరమని చెప్పారు. బతుకును ఆగం చేశారని, బతుకమ్మను మాయం చేశారని ధ్వజమెత్తారు. తెలంగాణ తల్లికి నివాళులు అర్పించాలి అనుకుంటే గన్ పార్క్ దగ్గర ముక్కు నెలకు రాయాలన్నారు. ఉద్యమకారులపై తుపాకీ ఎక్కు పెట్టినందుకు తెలంగాణ తల్లికి నివాళులర్పించే హక్కు సీఎం రేవంత్ రెడ్డికి లేదని చెప్పారు.

# విగ్రహంపై కావాలనే కొందరు రాజకీయం

● పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్



**హైదరాబాద్,డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ తల్లి విగ్రహాన్ని కావాలనే కొందరు రాజకీయం చేస్తున్నారని దుయ్యబట్టారు పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్. తెలంగాణ తల్లి విగ్రహం.. అచ్చం తెలంగాణ ఆడపడుచు, తల్లి మాదిరిగా ఉందన్నారు. నిజమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా ఉందన్నారు. దయచేసి దీన్ని రాజకీయం చేయవద్దని సూచన చేశారు. రూపుదిద్దుకున్న తెలంగాణ విగ్రహం శాశ్వతంగా ఉండేలా అవసరమైతే చట్టం తేవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మరోవైపు తెలంగాణకు సోమవారం (డిసెంబర్ 9) ప్రత్యేకమైన రోజుగా వర్ణించారు టీపీసీసీ చీఫ్. ఒకటి పార్టీ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం రోజు, 2009 డిసెంబర్ 9న తెలంగాణ ప్రక్రియ ప్రారంభించిన రోజుగా ఇదేనని గుర్తు చేశారు. తెలంగాణలో ఇవాళ చరిత్రాత్మకమైన రోజుగా వర్ణించారు. రాష్ట్ర ప్రజల తరపున సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాసనమండలి ఆవరణంలో మీడియాతో మాట్లాడారాయన. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహానికి మద్దతు తెలుపుతున్నామని తెలిపారు. వాస్తవాలు ప్రతిబింబించే విధంగా విగ్రహాలు రూపకల్పన చేయడం బాగుందన్నారు. తెలంగాణ ప్రజల జీవన విధానాన్ని ప్రతిబింబించే విధంగా విగ్రహం ఉంది. ముమ్మాటికీ తెలంగాణ సంస్కృతికి దర్పణం పడుతుందన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి శిల్పి, తెలంగాణ ప్రకృతి, సంప్రదాయాలను ప్రతిబింబించారన్నారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఈ రూపం మార్చకూడదు, అలా చేస్తే ప్రాముఖ్యత కోల్పోతుందన్నారు. టీఎస్ కంటే%%% టీజీ బాగుందని వెల్లడించారు.మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి విగ్రహంలో హస్తం ఆశీర్వదిస్తుందనే భావించాలన్నారు. సోనియాగాంధీ బర్త్ డే నాడు తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించాలని అప్పట్లో పార్లమెంట్‌లో కోరామని గుర్తు చేశారు.

# తెలంగాణ గ్రూప్-2 హాల్ టికెట్ల విడుదల

● 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు




**హైదరాబాద్,డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2024 గ్రూప్-2 హాల్ టిక్కెట్లు విడుదల అయ్యాయి. డిసెంబర్ 9 నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్లు అందుబాటులో ఉంటాయి. గ్రూప్ -2 పరీక్షకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు తెలంగాన పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెబ్‌సైట్ ద్వారా అడ్మిట్ కార్డును డౌన్ లోడ్ చేసుకోవచ్చు. 2024 డిసెంబర్ 15, 16 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష జరగనుంది. రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో గుర్తించిన 1368 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్ష జరగనుంది. గ్రూప్-2 సర్వీసెస్ రిక్రూట్మెంట్ పరీక్ష ఉదయం సెషన్లో ఉదయం సెషన్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-1, పేపర్-3, సాయంత్రం సెషన్లో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పేపర్-2, పేపర్-4 నిర్వహిస్తారు.గ్రూప్ 2 పరీక్షల ఉదయం సెషన్‌లో పరీక్షలు ఉదయం 08:30 గంటల నుంచి, మధ్యాహ్నం సెషన్ కోసం మధ్యాహ్నం 1:30 గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. ఉదయం సెషన్ కు ఉదయం 9:30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ కు మధ్యాహ్నం 2:30 గంటలకు పరీక్షా కేంద్రం గేట్లను మూసివేస్తారు మరియు గేట్లు మూసివేసిన తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థిని అనుమతించరు. మొదటి సెషన్ పరీక్షకు ఉపయోగించిన డౌన్ లోడ్ చేసిన హాల్ టికెట్ కాపీని మిగిలిన సెషన్లకు ఉపయోగించేలా అభ్యర్థులు చూసుకోవాలి. తుది ఎంపిక ప్రక్రియ పూర్తయ్యే వరకు హాల్ టికెట్ భద్రపరుచుకోవాలి. అవసరమైనప్పుడు వాటిని ఉత్పత్తి చేయాలి. తరువాత డూప్లికేట్ హాల్ టికెట్ జారీ చేయరని కమిషన్ స్పష్టం చేసింది.

# స్వరాష్ట్ర కలను సాకారం చేసిన మహోన్నత వ్యక్తి సోనియా గాంధీ




**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మహోన్నత వ్యక్తి కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అని వేలేరు మాజీ సర్పంచ్ సద్దాం హుస్సేన్, పార్టీ నేతలు అన్నారు. సోమవారం సోనియాగాంధీ జన్మదినం పురస్కరించుకొని, తెలంగాణ ప్రజానీకం తరుపున ఆ తల్లికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వేలేరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కేక్ కట్ చేశారు ఈ సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, పండ్ల పంపిణీ చేశారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనందదంగా ఉందన్నారు. 60 ఏండ్ల తెలంగాణా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మన అమ్మ సోనియమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జున్రు సంపత్ జిల్లా నాయకులు మూపిన్నింటి తిరుపతి రెడ్డి , వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యుడు జోడుముంతల సంపత్,అక్కల శంకర్, కనుకం రాజయ్య, జోగు మల్లయ్య, దండ చంద్ర రెడ్డి ఎర్రోళ్ల మల్లయ్య జున్రు మల్లేశం గొల్లకృష్ణం పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీపతి రమేష్ కనుపర్తి సంపత్, జెట్టి అరవింద్,మాజీ సర్పంచ్ రాజ మల్లయ్య,శాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కూరపాటి శంకర్ కమ్మరి పేట గ్రామ శాఖ అధ్యక్షులు జరుపుల రమేష్, గజ్జెల్లి రమేష్, మూడపు రాజు,రఫీ,ఆరిఫ్,యాకుబ్ పాషా, కూరపాటి శ్రీకాంత్, మూడపు రాజు,లింగయ్య,మల్లేష్, గుండు శంకర్, గుండు సాంబరాజు, రాజు రమేష్ పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాజీపేట 47వ డివిజన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా కాళేశ్వరం వంశీనాథ్



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాజీపేట 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడి గా కాళేశ్వరం వంశీనాథ్ ఎన్నికయ్యారు. ఇటీవల జరిగిన ఎన్నికల లో ఘన విజయం సాధించినా.. సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ ఫెడరేషన్ ఛైర్మన్, జంగా రాఘవ రెడ్డి ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. కాజీపేట 47 వ డివిజన్ కు చెందిన కాళేశ్వరం వంశీనాథ్ ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో కాజీపేట 47 వ డివిజన్ యూత్ అధ్యక్షుడిగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా వంశి నాథ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల దేశ రాష్ట్ర ప్రజలకి, పార్టీ లో జండా పట్టిన ప్రతి కార్యకర్త లకు గుర్తింపు లభిస్తుంది అని అన్నారు. గత నెల రోజులుగా కొనసాగిన తెలంగాణ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలుపొందడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. గతంలో కూడా వంశీనాథ్ తండ్రి మునినాథ్ కూడా సీనియర్ కాంగ్రెస్ నాయకులు అని, రాజీవ్ గాంధీ హయం నుండి కాంగ్రెస్ నాయకుడిగా పనిచేశారని, అలాగే కాంగ్రెస్ అంటే తన తండ్రి కి ఉన్న ఇష్టాన్నే వంశీనాథ్ నీ కూడ కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షించేలా చేశాయి అని ఆయన స్ఫూర్తి తోనే కాంగ్రెస్ యూత్ విభాగం లో చురుకైన నాయకుడిగా పని చేస్తున్నాను అని అన్నారు. ఇంతకు ముందు డివిజన్ యూత్ సోషల్ మీడియా ఇన్చార్జిగా కూడా పనిచేసిన అనుభవం కూడా నా ఎన్నికకు తోడైంది అని అన్నారు. ఈ ఎన్నికల్లో నన్ను ప్రోత్సహించిన జంగా రాఘవరెడ్డికి, 47 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సందేల విజయ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇమ్మడి బాబుకి, అనుబంధ సంఘాల, సోషల్ మీడియా వారియర్స్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మహిళా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బయ్యారంలో 'సీఎం కప్'-2024 పోటీలు



**బయ్యారం,డిసెంబర్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (సాట్) ఆధ్వర్యంలో 'సీఎం కప్-2024'ను ప్రభుత్వం గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ క్రీడా విభాగాల్లో నిర్వహించనుంది. ఈ పోటీలు డిసెంబర్ 10,11,12 తేదీలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సీఎం కప్ గేమ్స్ బయ్యారం బాయ్స్ హైస్కూల్ నందు నిర్వహించ బడును. నిర్వహించు క్రీడలు కబడ్డీ, వాలీబాల్, కో కో, అథ్లెటిక్స్ ఈ క్రీడలు 14 నుండి 17 సంవత్సరాలు, 17 సంవత్సరాల పై బడిన వారు పోటీల్లో పాల్గొన వచ్చునని, మండలంలో గెలుపొందిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేయబడుతుందని మండల విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆసక్తి ఉన్నవారు ఉదయం 9 గంటలకు బయ్యారం బాయ్స్ హై స్కూల్ నందు నమోదు చేయించుకోగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9963822465.

# భావితరాల స్ఫూర్తి దాత కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ

- కాజీపేట డిజిల్ కాలనీ చౌరస్తాలో.. ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు..





**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన గొప్ప మహోన్నత వ్యక్తి, భావితరాలకు స్ఫూర్తి గా నిలిచిన నాయకురాలు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ అని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ -రజాలి, కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ అన్నారు. సోమవారం సోనియాగాంధీ జన్మదిన పురస్కరించుకొని కాజీపేట డీజిల్ కాలనీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కార్పొరేటర్ విజయశ్రీ -రజాలి, జిల్లా అధికార ప్రతినిధి మనోహర్ మీడియాతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా అధికార ప్రతినిధి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ అంకుష్, మాజీ కార్పొరేటర్ గుంటి కుమారస్వామి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఓబిసి జిల్లా కో-ఆర్డినేటర్ దువ్వ వీరేష్ కుమార్, బీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ శ్రీకాంత్, కుమార్, బీసీ సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇప్ప శ్రీకాంత్, కాంగ్రెస్ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ జానపట్ల నికుజ్జెన్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజారపు యాదగిరి, మహమ్మద్ సాదిక్, భరత్, కొమురవెల్లి రమేష్ రాజారపు మల్లేష్, తమ్ముడి మధు.. బొబ్బిలి రవి, వళబోజు రవీందర్, బైరపాక ప్రకాష్,కొండ్ర తిరుపతి, దివాకర్ సామేలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, రాష్ట్ర నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో ప్రజా సమస్యలపై సర్వే చేపట్టి పోరాటాలు చేయాలి..

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్




**గార్ల,డిసెంబర్9(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే చేపట్టి పోరాటాలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు పిలుపునిచ్చారు. స్దానిక మంగపతిరావు భవనంలో చింత ఎల్లయ్య అధ్యక్షతన సోమవారం జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు.ఇంటి స్థలాలు, ఇండ్లు,రేషన్ కార్డు,జాబ్ కార్డులు లేని వారు,నిరుద్యోగులు,చేతి వృత్తులు వారు,వ్యవసాయ భూమి లేని పేదలు,రుణమాఫీ లు కాని రైతులు,పెన్షన్ రాని లబ్ధిదారులు,కౌలు రైతుల సమస్యలు,కబ్జాలకు గురైన ప్రభుత్వ భూములు తదితర అంశాలపై సర్వే చేపట్టాలన్నారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అరు గ్యారెంటీ ల హామీలను అమలు చేయడం లో విఫలమైందని కేవలం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమే అమలు అవుతుందని, మిగతా హామీలను పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని విమర్శించారు.హామీలను అమలు చేయకుండా లోటు బడ్జెట్ సాకుతో ప్రజలను సంవత్సర కాలంగా మభ్య పెడుతున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలలో పెరుగుతున్న అసంతృప్తి ఉద్యమాలు,అందోళన రూపంలో తీవ్ర రూపం దాల్చక ముందే ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కుంట ఉపేందర్,మండల కమిటీ సభ్యులు వంగూరి వెంకటేశ్వర్లు,అంబటి వీరాస్వామి,మల్లెల నాగమణి, తాళ్లపల్లి రమా,బొబ్బా ఉపేందర్,భాగం లోకేశ్వరావు, ఎస్.కె మౌలానా,డి.కై బాబు, చింత బాబు తదితరులు ఉన్నారు.

# ఘనంగా సోనియమ్మ జన్మదిన వేడుకలు..

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి

**చిట్యాల, డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా కేకును కట్ చేసి సోనియమ్మ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అరవై యేండ్ల ఆకాంక్షను నెరవేర్చిన తల్లి సోనియమ్మ గారని, 2004 మరియు 2009 ఎన్నికల్లో ఒంటిచేత్తో కాంగ్రెస్ పార్టీని గెలిపించిన మహా నాయకురాలు వారి వల్లనే తెలంగాణ రాష్ట్రం సాధ్యం అయ్యిందని. సోనియమ్మ గారి హయాంలోనే రాజీవ ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఉపాధి, ఏక కాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఉద్యోగ నోటిఫికేషన్లు, వెనుక బడిన వర్గాలకు రాయితీ రుణాలు ఇలా చెప్పుకుంటూ ప్రతి ఒక్కటి సోనియమ్మ గారి హయాంలోనే అత్యున్నత పథకాలు నిజమైన పేదలకు అందాయని అన్నారు. తెలంగాణ ప్రజల సాక్షిగా ప్రమాణం చేసిన సోనియమ్మ మాటకు కట్టుబడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గత సంవత్సరం జన్మదినం సందర్భంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా పేదలకు 10 లక్షల వరకు ఉచిత వైద్యం, గృహజ్యోతి ద్వారా మహిళకు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరిగింది. తెలంగాణ తల్లి సోనియమ్మ గారికి మరొకసారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నిండు నూరేళ్ళు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అన్నారు.చిట్యాల మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి-సత్యం , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, ఓబీసీ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మండల నాయకులు పర్లపెల్లి కుమార్, యూత్ నాయకులు గోల్కొండ నాగరాజు, ఆరేపెల్లి రమణ, శివ, అల్లం రాజు, చిరంజీవి, నాగరాజు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ




**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** మడిపల్లి ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ చైర్మన్ శ్రావణి, జిల్లా చైర్మన్ హరికిషన్ రెడ్డి ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను, సద్వినియం చేసుకొని, చదువులో రాణించి ఉన్నత స్థాయిలో ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి తాజా, మాజీ సర్పంచ్ చిర్ర సుమలత-విజయ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడిగా ధారావత్ రాజ్ కుమార్



**బయ్యారం,డిసెంబర్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం ప్రజా పరిషత్ డెవలప్మెంట్ కార్యాలయంలో ఎంపీడీవో విజయలక్ష్మి అధ్యక్షతన ఎంపీఓ చంద్రమోహన్ ఆధ్వర్యంలో బయ్యారం మండల పంచాయతీ కార్యదర్శుల మండల కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది.అధ్యక్షులుగా దారావత్ రాజ్ కుమార్,గౌరవ అధ్యక్షులుగా బానోత్ శ్రీధర్,జనరల్ సెక్రటరీ బానోత్ నరేష్,కోశాధికారి వట్టం సురేందర్, ఉపాధ్యక్షురాలు లావుడ్య పావని,ఉపాధ్యక్షులు సూర్నపాక వేణు,గౌరవ సలహాదారులుగా మాలోత్ మోతిలాల్,జనగాం రామస్వామి, నౌరాక్ అలీ,డోలి రమేష్,రఫీ,ఈసీ మెంబెర్స్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా.. సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

- సోనియాగాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా హనుమకొండ లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, విజయశ్రీ-రజాలి, జిల్లా లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, పీసీసీ సభ్యులు ఈ వి శ్రీనివాస్, బత్తిని శ్రీనివాస్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బంక సంపత్, సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నాయిని లక్ష్మా రెడ్డి, గుంటి స్వప్న, మేరీ, నసీమ్ జాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.



## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**గంగాధర, డిసెంబర్ 9 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని మధురానగర్ ఎక్స్ రోడ్ నందు గంగాధర మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోతెలంగాణ ప్రదాత తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం కేక్ కట్ చేసి స్వీట్ పంపిణీ చేయడం జరిగినది.

## కరీంనగర్ టవర్ సర్కిల్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక



**గంగాధర, డిసెంబర్ 8 (పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా కరీంనగర్ టవర్ సర్కిల్ ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం అధ్యక్షునిగా కాచం రమేష్ , సెక్రటరీగా సిరిపురం మనోజ్ కుమార్ , కోశాధికారిగా పైడ రవి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపినారు. ఇట్టి కార్యక్రమానికి దేవిశెట్టి రమేష్, కాచం కృష్ణమూర్తి, పడకంటి శ్రీనివాస్, పడకంటి రాము, పోల సుబాష్, యంసాని రాజేందర్, కాచం రవీందర్, సామ మిథున్, బొడ్ల మధు, బొల్లం శ్రీనివాస్, మరియూ ఇతర గ్రూప్ సభ్యులుపాల్గొన్నారు.

## సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కరీముల్లా షా దర్గాలో ఘనంగా ప్రార్థనలు...



**కరీంనగర్, డిసెంబర్ 09 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రధాత ఏఐసీసీ చైర్ పర్సన్ సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఈరోజు నగరం లోని కరీముల్లాహ్ షా దర్గా లో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మెహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో పూల చాదర్ సమర్పించి ప్రయర్ (దుఆ) చేయడం జరిగింది అనంతరం మాట్లాడుతూ సోనియా గాంధీ, అరురరోగ్యాలతో ఎల్లా కలాం చల్లగా ఉండాలని త్యాగాల కుటుంబంలో ఉన్న రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి కావాలని గాంధీ కలలు కన్నా దేశం రావాలని అన్నారు ఈ కారిక్రమంలో సుడా, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కె నరేందర్ రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జ్ పి శ్రీనివాస్, ఎక్స్ ఎమ్మెల్యే ఏ.మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కె.పద్మాకర్ రెడ్డి, SC సెల్ చైర్మన్ అరుణ్, ST సెల్ చైర్మన్ శ్రవణ్, నవాబ్, అబ్దుల్ రహేమాన్, నేహాల్, అహ్మద్ లేయీక్ ఖాద్రి, ఏ భాస్కర్ రెడ్డి, ఎండీ కాలీముద్దీన్, ఫెరోజ్, ఆమేర్, ఖాజా ఖాన్, ఇమ్రాన్ గణపతి సయ్యద్ కరీం, వెంకటరెడ్డి, అజీమ్, శ్రీనివాస్, నుశ్రత్, ఇక్రమ్, సలీం, అక్బర్, బ్యాబాని, సిరాజ్, బారి ,ఆరిఫ్, పాషా షాహిన్ షా, రాజ్ కుమార్, రాజి రెడ్డి, మతీన్ తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**కరీంనగర్, డిసెంబర్ 09 (పీసీడబ్ల్యూ న్యూస్):** స్వరాష్ట్ర ప్రదాత, స్వరాష్ట్ర కాంక్ష నెరవేర్చి, నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల స్వప్నం సాకారం చేసిన తల్లి శ్రీమతి సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని కరీంనగర్ నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా గ్రంధాలయ చైర్మన్ సత్తు మల్లేశం, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ పురుమల్ల శ్రీనివాస్తో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సుడా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చేలా స్వరాష్ట్రాన్ని ప్రకటించిన అమ్మ సోనియమ్మ కు సదా తెలంగాణ సమాజం రుణపడి ఉంటుందని అన్నారు. తెలంగాణ ప్రజలందరి పక్షాన సోనియమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 09(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈరోజు కరీంనగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ పురమళ్ళ శ్రినివాస్ హాజరై కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది, తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేర్చిన జన్మదిన జరుపుకోవడం శుభపరిణామం అని తెలంగాణ ప్రజలు సోనియా గాంధీకి రుణపడి ఉంటారని తెలపారు, ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ రాష్ట్ర మహిళా నాయకురాలు ఐల ప్రసన్న టౌన్ అధ్యక్షులు గుడిసెల రమేష్, కరీంనగర్ మహిళ నియోజకవర్గం అధ్యక్షురాలు విజయ్ మున్నా మాధవి, గాలి రమేష్ యాదవ్, మామిడి మొగిలి, తాటిపల్లి శంకర్, అంజలి, కనకలక్ష్మి, తార, మొహమ్మద్ షబ్బీర్, ప్రసాద్, కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి సాగర్ తదితరులు పాల్గొన్నారు

## 27వ డివిజన్‌లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు






**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 09(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని 27వ డివిజన్ హుస్సైనిపురలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుల తరపున సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు, నగర సిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ అబ్దుల్ బారి మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదిన సంధర్భంగా ఈ రోజు 27వ డివిజన్ లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగిందని, సోనియా గాంధీ నిండు నూరేళ్ళు సళ్లగా వుండాలని, కాంగ్రెస్ పార్టీకి చేసినటువంటి సేవలు వర్ణించలేమని, ఇందిరా గాంధీ మరణాంతరం తను ప్రధాని కాకున్నా భాద్యతలను మరవకుండ దేశం కోసం తన సేవలను అందించారనీ అన్నారు, ఈ కార్యక్రమంలో అబ్దుల్ బారి, మొహమ్మద్ సిరాజ్. మొహమ్మద్ బషీర్. సయ్యద్ ఖలీల్, మొహమ్మద్ సజీద్. అల్తాఫ్, మోసిన్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## విభజన చట్టంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**• సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీను**





**బయ్యారం,డిసెంబర్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రం లో స్థానిక వేజెల్ల సైదులు రావు భవన్(సిపిఎం పార్టీ కార్యాలయం) లో వెంకన్న అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ నాటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విభజన సమయంలో రాష్ట్రాల పునర్విభజన చట్టంలో 32 వేల కోట్లతో ప్రభుత్వ రంగ సంస్థ సెయిల్ ఆధ్వర్యంలో బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని స్పష్టంగా ప్రకటించిందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం అయినా నేటికీ బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.రాష్ట్ర విభజన తర్వాత ఎన్నికైనటువంటి ప్రజా ప్రతినిధులు కూడా పరిశ్రమ ఏర్పాటు కు ప్రయత్నం చేయకుండా కేవలం సర్వేలు కమిటీల పేరుతో రాజకీయ స్వార్థం కోసం బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటు ను వినియోగించుకుంటున్నారని ఆరోపించారు. పరిశ్రమ ఏర్పాటులో గత పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ ని విమర్శించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలమైనా పరిశ్రమ ఏర్పాటు పై నోరు మెదపడం లేదని విమర్శించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభిప్రాయాన్ని ఆకాంక్షలు గుర్తించి పరిశ్రమను ఏర్పాటు చేసి ఈ ప్రాంత ప్రజల నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా సీతారామ ఎత్తుపోతల పథకం కూడా బయ్యారం ప్రజలకు అందనీ ద్రాక్ష గానే మిగిలి పోయిందని పాత డిజైన్ ప్రకారం సీతారామ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలని కోరారు. ఎన్నికలు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని లేని యెడల సిపిఎం,అనుబంధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మాండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు,బల్లెం ఆనందరావు, విజయ,అంగిరేకుల నాగేశ్వరావు,వల్లాల వెంకన్న, చంటి,తిరుపతి రావు, యాకూబ్,పురుషోత్తం,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు..



**బయ్యారం,డిసెంబర్ 9(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ ముఖ్య నాయకులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సోనియా గాంధీ జన్మదినం రోజునే తెలంగాణ ప్రకటన వచ్చిందని పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని నేతలు పేర్కొన్నారు.తెలంగాణ ఇచ్చిన నిజమైన తెలంగాణ తల్లి సోనియా గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,తిరుమల ప్రభాకర్ రెడ్డి,వేల్పుల శ్రీనివాస్,భూక్యా ప్రవీణ్ నాయక్,సూరం సుధాకర్ రెడ్డి, తిరుమల చంద్రా రెడ్డి,మంద నాగరాజు,తమ్మిశెట్టి వెంకటపతి,చెరుకుపల్లి నర్సయ్య,మధుకర్ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## రుక్మాపూర్ గ్రామపంచాయతీలో గ్రామసభ



**గంగాధర, డిసెంబర్ 9(పీసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం ఈరోజు చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామపంచాయితీ కార్యలయంలో గ్రామకార్యదర్శి శ్రీమతి మాచర్ల విజయ గారి ఆద్వర్యంలో జరిగిన " గ్రామ సభ" కు హాజరైన తాజామాజీ ఎం పి పి చిలుక రవీందర్ వారు గ్రామ సభను ఉద్దేశించి ఈవిధంగా మాట్లాడుతూ ప్రస్తుతం ఇప్పుడున్న ప్రత్యేక అదికారుల పాలన జరుగుచున్ననేపధ్యంలో నేడు మనగ్రామంలో గ్రామపంచాయితీ కార్యలయఆవరణలో మన ఉరికి సంబందించిన అబివృద్దికోసం చర్చించుకొనే వేదికనే ఈ మనంజరుపుకుంటున్న గ్రామ సభ. గ్రామానికి కావలసిన మౌళిక సదుపాయాలను అద్యయనం చేసుకొని వాటి ప్రాముఖ్యతనుబట్టీ ప్రాధాన్యతక్రమంలో తీసుకొని పనులు చేపడితేబాగుంటుందని సూచనప్రాయంగా తెలియజేస్తూ, నిరంతరం జరుగుచున్న పారిశుధ్యపనులను, త్రాగునీటి సరఫరా, వీదిలైట్ల వీదిదీపాలను, నర్సరీలో మొక్కల పోషణ వాటి నిర్వహణ మొదలగు పనులను సక్రమంగా జరిపిస్తున్న గ్రామకార్యదర్శి గారికి ప్రత్యేక దన్యవాదాలు తెలియజేస్తూ, అనునిత్యం విదినిర్వహణలో అలుపెరగని సేవలందిస్తున్న పారిశుద్యకార్మికులకు నా ప్రత్యేకమైన అభినందనలను తెలియజేస్తున్నానని అన్నారు." ఫాతిమా నగర్ ఎడోరేషన్ సొసైటీ" జ్యోతినగర్ కరీంనగర్ వారు స్వచ్ఛందసంస్థ ద్వారా ఉచితంగా ఆరునెలల కుట్టుమిషన్ శిక్షణను ఇవ్వనున్నారు మన గ్రామములోని మహిళా సోదరీమణులకు ఇది చక్కటి అవకాశం దీనిని మహిళా మూర్తులందరు సద్వినియోగం చేసుకోగలరని కోరుచున్నానని అన్నారు. నీటి సౌకర్యం లేనివారికి ఈ ఫాతిమా నగర్ ఎడోరేషన్ సొసైటీ వారు ఉచిత బోర్ వెల్ ను వేయుటకు సిద్దంగావున్నారు కావున మన గ్రామంలో ఎక్కడైన నీటిఎద్దడివున్న వాడలో దీనిని ఉపయోగించుకోవలసిందిగ కోరుచున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధనోపాద్యాయులు శ్రీధర్ , ప్రైమరీస్కూల్ ప్రధానోపాద్యాయురాలు ఋషేంద్రమణి , అంగన్వాడి టీచర్ స్వరూప , తాజామాజీ ఉప సర్పంచ్ ముద్దసాని చిరంజీవి , తాజామాజీ వార్డు సభ్యురాలు శ్రమతి చెల్లోజు అరుణ , ఎ ఎన్ ఎమ్ రాజేశ్వరి డీలర్లు వనిత ,రాము , వి వోలు మంగ , కవిత , ఫీల్డ్ అస్టెంట్ అంజలా దేవి , ఫాతిమా నగర్ ఎడోరేషన్ సొసైటీ ప్రతినిది మౌనిక , కారోబార్ సలీం ,లంక రాజేందర్ , పంపుమెకానిక్ దొంతిసారపు వీరయ్య , పురప్రముఖులు ముద్దసాని శ్రీనివాస్ ,ముద్దసాని శంకరయ్య , గ్రామ పంచాయితీ కార్యలయ సిబ్బంది మొదలగువారు పాల్గొన్నారు.

## సంపధనలను దోచుకున్నారే తప్పా తెలంగాణను అభివృద్ధి చేయలే

**• కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏలేటి శివారెడ్డి**



**మొగుళ్ళపల్లి, డిసెంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మొగుళ్లపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆకుతోట కుమారస్వామి ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా . కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం జిల్లా నాయకులు ఏలేటి శివారెడ్డి మాట్లాడుతూ ఆనాడూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో. తెలంగాణలోని సిరిసంపదలు. ఖనిజ సంపదలు అన్ని ఉన్నా. అన్ని సంపదలను దోచుకెళ్లి ఆంధ్రను అభివృద్ధి చేసుకున్నారే తప్పా. తెలంగాణను పట్టిచుకున్న పాపానపోలేదని. తెలంగాణకు జరుగుతున్న అన్యాన్ని గర్తించిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ అమరుల త్యాగాలను మరువకుండా తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ ఋణం తీర్చుకోలేమని కోట్ల జనాభా ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీనీ తెలంగాణ ప్రజలు ఎన్నడూ మర్చిపోలేరని అయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ రఫీ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము పట్టణ అధ్యక్షులు క్యాతరాజు రమేష్,.బొల్లపెల్లి రాములు, మధుకర్ రెడ్డి,రక్తాని గోపాల్ రావు నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్,, బి ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రఆవిష్కరణ

**• ముఖ్య అతిధి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,డిసెంబర్ 9,(పిసిడబ్ల్యూ న్యూస్):** నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల తల రాత,60 ఏళ్ల ఆకాంక్ష ఫలించిన దివ్యదినం డిసెంబర్ 9,సందర్భంగా ప్రజాపాలన విజయోసత్సవాలు పురస్కరించుకొని డాక్టర్,, బి, ఆర్, అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం ప్రధాన ద్వారం వద్ద తెలంగాణ తల్లి విగ్రహన్ని తెలంగాణ అన్ని ప్రాంతాలనుండి వచ్చిన తెలంగాణ తల్లుల ఆశీస్సుల మధ్య రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు, తెలంగాణ గీతాన్ని ఆలపించారు, డ్రోన్ విన్యాసాలు, కళ నృత్యలు, ఎల్ ఈ డి లతో అద్భుతమైన లైటింగ్ పండుగ అంటే ఇంత గొప్పగా ఉంటదా అన్నట్టుగా జరిగింది,ఎన్ని అడ్డంకులు వచ్చిన రాజకీయంగా ఇంకొక ప్రాంతంలో మనుగడ ప్రశ్నర్ధకమైన, మరో ఆలోచన లేకుండా. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన దినం ఈ సందర్భంగా డాక్టర్,, బి ఆర్, అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం తెలంగాణ తల్లి విగ్ర ఆవిష్కరణ సభ మీది నుండి సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, తెలంగాణ గీతన్ని రచించిన అందెశ్రీకి,తెలంగాణ తల్లి విగ్రహ శిల్ప రమణ లకు సన్మానం జరిగింది,ఈ గొప్ప కార్యక్రమం లో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, అసెంబ్లీ స్పీకర్,రాష్ట్ర మంత్రులు, ఎం ఎల్ ఏ లు, తెలంగాణ తల్లులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాలు, ఇతరులు పాల్గొని తెలంగాణ తల్లి విగ్ర ఆవిష్కరణ కార్యక్రమం విజయ వంతం చేసారు,అంతకు ముందు ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీ శాంత కుమారి సచివాలయ ఉద్యోగులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని తిరిగి చూసారు.

# ఆశా కార్యకర్తలకు 18 వేల రూపాయలు నెలవారి జీతం ఇవ్వండి...

**● బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సీఎం రేవంత్ రెడ్డి సిఎస్ శాంత కుమారిలకు విజ్ఞప్తి**



**కరీంనగర్ జిల్లా, డిసెంబర్ 09 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ హాస్పిటల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రోజువారి 12 గంటలు పని చేస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ పోలియో ఇంజక్షన్లు మరియు ఇతర ఎన్నో రకాల పనులు చేపడుతూ ప్రజలకు అందుబాటులో ఉండే ఆశ కార్యకర్తలకు నెలకు 18 వేల రూపాయలు నెల చొప్పున వారికి పరిహారం ఇచ్చినంత మాత్రాన కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు నష్టమేం లేదు ఎందుకంటే ప్రభుత్వ హాస్పిటల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మరియు పోలియో చుక్కలు మరియు ఇతర ఇంజక్షన్లు ఇస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని రకాల సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు నెలకు 18 వేల రూపాయలు జీతం ఇచ్చిన చాలా బాగుంటుందని తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చీఫ్ సెక్రటరీ శాంత కుమారీలకు తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం పక్షాన రెప్రెసెంటేషన్లో అందించడం జరిగింది అని సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు గతంలో కూడా కరోనా సందర్భంలో కూడా ప్రతి ఒక్కరి ఇంటి ఇంటికి వెళ్లి వారి ఆరోగ్యం గురించి తెలుసుకుంటూ వారికి ప్రభుత్వం ద్వారా వచ్చిన మందులను ఇంటి ఇంటికి అందించిన ఘనత ఆశా కార్యకర్త లకు చెందిందని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలియజేశారు ప్రతిరోజు తెల్ల సారీలు కట్టుకొని అన్ని గ్రామీణ ప్రాంతాలలో హెల్త్ అసిస్టెంట్లతో పాటు స్టాఫ్ నర్సులతో తిరుగుతూ ప్రజలకు జ్వరం దగ్గు ఇతర అనారోగ్యాలతో ఇబ్బంది పడుతున్న ప్రజల వద్దకు వెళ్లి వారికి గోళీలు మరియు ఇంజక్షన్లు అన్ని రకాల ప్రభుత్వం ద్వారా మంజూరైన మందులను సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యల గురించి తెలుసుకుంటూ డాక్టర్లకు ఇన్ఫర్మేషన్ ఇచ్చే వారిలో ముందు వరుసలో పనిచేస్తున్న వారు ఆశ కార్యకర్తలు అలాంటి వారికి వారి సేవలను గుర్తిస్తూ వారికి నెలకు 18 వేల రూపాయలు ఇచ్చినంత మాత్రాన ప్రభుత్వానికి ఒరిగేది ఏమీ లేదని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు కనుక ఆశా కార్యకర్తలను వారి సేవలను గుర్తిస్తూ వారు కోరుతున్న కోరికలను తీర్చవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలది అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు కనుక ఆశా కార్యకర్తల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారు కోరుతున్న కోరికలను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ సంఘం పక్షాన ఇచ్చిన వినతి పత్రాలలో మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

# సి.ఎస్.ఐ బెతెల్ ఆశ్రమంలో సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలు





**పరకాల, డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత జాతీయ కాంగ్రెస్ నాయకురాలు, తెలంగాణ తల్లి శ్రీమతి సోనియా గాంధీ 79వ జన్మదినం పురస్కరించుకొని హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బొచ్చు కోమల –జెమిని ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని సి.ఎస్.ఐ బేతెల్ అనాధాశ్రమంలో అనాథ పిల్లలకు, కేక్ కటింగ్ చేసి, పండ్లు, బ్రెడ్ పంపించేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ60 ఏళ్ల గాయాలను మాన్పుతు,ఆరు దశాబ్దాల స్వరాష్ట్ర కలను నిజం చేస్తూ, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల కోరిక అయినటువంటి తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మన తెలంగాణ ప్రదాత,తల్లి సోనియా గాంధీ కి తెలంగాణ రాష్ట్ర ప్రజలు రుణపడి ఉంటారు అని, తెలుపుతూ... సోనియా గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు అలాగే తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆర్ గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ తెలంగాణ అభివృద్ధికై పాటుపడుతున్నారని ఇందిరమ్మ రాజ్యాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. మరియు యువత ఏలాంటి మత్తు పదార్థాలకు తావు ఇవ్వకుండా తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చే విధంగా దేశ భవిష్యత్తు కోసం ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ బొమ్మకంటి రుద్రమదేవి, చంద్రమౌళి (ఎస్సీ విభాగం అధ్యక్షులు) కాంగ్రెస్ నాయకులు మడికొండ చంగల్ రావు, బొచ్చు సంపత్, కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు బొచ్చు అనిల్, బొచ్చు రాజు,బొచ్చు నాగరాజు, జూపాక కిషన్, కోడేపాక రాకేష్, ఒంటేరు వినయ్, మడికొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మ కార్యక్రమానికి హాజరైన మాజీ జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి

**టేకుమట్ల, డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన దూడపాక శ్రీనివాస్ తాతగారు దూడపాక లింగయ్య ఇటీవల మృతి చెందగా ఈరోజు వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించన టేకుమట్ల మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి మాజీ ఉపసర్పంచ్ రాంబాబు మిట్టపల్లి బాబు రాజు మరి నాయకులు పాల్గొన్నారు



# ఆత్మీయంగా పరామర్శించిన అంబాల చంద్రమౌళి

**● సుడిగాలిలా పరామర్శలు**



**టేకుమట్ల, డిసెంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని సోమనపల్లి గ్రామానికి చెందిన మారేపల్లి పోచమ్మ... పరమదించి.. 9వ రోజు అయినది.. ఈ సందర్భంగా వాళ్ల కుమారుడైన మారపల్లి రాజుకు అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పించి లాస్ట్ రోజుకు 50 కిలోల బియ్యం అందజేసిన ఎం ఆర్ పి ఎస్ ఎంఎస్పి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమౌళి మాదిగ.. సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లిమల్లేష్. జిల్లా నాయకులు. నోముల శ్రీనివాస్ మాదిగ ఎర్ర ఆదిత్య మాదిగ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు రోంటల సంపత్ అకేనపల్లి ఎంపీటీసీ రామ్ రామ్ చందర్ మాదిగఎం ఎస్ పి.మండల అధ్యక్షులు పార్నంది బిక్షపతి మాదిగ ఎమ్మెస్పీ మండల ఉపాధ్యక్షులు బోయిని కిష్టయ్య వక్కల భద్రయ్య మాదిగ సంయుక్త కార్యదర్శిఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు రేణి కుంట్ల శంకర్ మాదిగ ఇల్లంల శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు మచ్చ శ్రీకాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గంధం రాజ శంకర్ మాదిగ గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

**● టేకుమట్ల మండల నాయకులు**



**టేకుమట్ల, డిసెంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో పదవ తరగతి విద్యార్థులకు 44 మందికి ఆల్ ఇన్ వన్ గైడ్లను జిల్లా నాయకుడు దొంతుల శ్రీనుతో కలిసి పంపిణీ చేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్స్వరాష్ట్ర కలను సాకారం చేసి సకల జనుల జీవితాల్లో వెలుగులు నింపి బంగారు తెలంగాణకు బాటలు వేసిన తల్లి సోనియమ్మ జన్మదినం సందర్భంగా యావత్ తెలంగాణ ప్రజానీకం తరుపున ఆ తల్లికి హృదయ పూర్వక జన్మదిన టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సోనియా గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారుఅనంతరం సతీష్ గౌడ్ మాట్లాడుతూ ఏఐసిసి అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు.ఇది చేతల ప్రభుత్వంఇలా గెలిచి అలా ఎన్నికల హామీల అమలు షురూ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీ..రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద అక్షరాల రూ.10,00,000 వరకు కవరేజి పెంపు.2లక్షల రూపాయల రైతు రుణమాఫీ 60 ఏండ్ల తెలంగాణా ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన మన అమ్మ సోనియమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. 125 ఏళ్ళ చరిత్రగల కాంగ్రెస్ పార్టీకి అతి ఎక్కువ కాలం అధ్యక్షురాలిగా వ్యవహరించిన వారిగా ఆమె చరిత్ర సృష్టించారు.దేశ సమగ్రత గురించి తన ప్రాణాలు విడిచింది ఆమె అత్త, దేశంలో ఉగ్ర వాదులను అరి కట్టే క్రమంలో తన ప్రాణాలు విడిచిన భర్త రాజీవ్ గాంధీ గారు అలాంటి కుటుంబంలోంచి వచ్చిన సోనియా గాంధి.రెండు సార్లు ప్రధాన మంత్రిగా అవకాశం వచ్చిన కూడా సోనియా గాంధీ గారు ప్రధాన మంత్రిపదవి చేపట్టకుండ తృణప్రాయంగా వదిలి వేసినటువంటి మహనీయురాలు అని కొనియాడారు. యూపీఏ, జాతీయ సలహా సంఘాల అధ్యక్షురాలిగా, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, సమాచార హక్కు చట్టాల అమలులో ముఖ్యపాత్ర పోషించారు సోనియా.ఆమె నాయకత్వంలో,కాంగ్రెస్ పార్టీ 2009లో సారస్వత ఎన్నికల్లో గెలిచి,మన్మోహన్ సింగ్ ప్రధానిగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్. ఓబిసి నియోజకవర్గం చైర్మన్ ఓరుగంటి శేఖర్.బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ నాంపల్లి వీరేశం.బ్లాక్ వైస్ ప్రెసిడెంట్ బొల్లికొండ రాజయ్య. మండల ప్రధాన కార్యదర్శి బండి రవీందర్.ఎడ్ల రమేష్.దాసరపు సదానందం.ఐ భూమిరెడ్డి.మండల కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాదం కొమరయ్య.మోతె రాజమౌళి.కోశాధికారి శాస్త్రాల కిరణ్.యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్.మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కనుమర్గుల సంపత్.కిరణ్ రావు జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల యశ్వంత్.యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోలుగూరి అనిల్.టేకుమట్ల టౌన్ అధ్యక్షులు పెరుమాండ్ల క్రాంతి గౌడ్ యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు నూనెటి రమేష్.గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి వెంకటేశ్వర్లు బిక్కినేని సంపత్ రావు.భూపెల్లి రవీందర్.మండల్ నాయకులు కోయాల చిరంజీవి.వంగ నరేష్ పోల్ దాసరి రాజేశం.గుర్రపు దయాకర్ ఎండి ఖాదర్ రాణా ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బిఆర్ఎస్ నేత...

**వేములవాడ, డిసెంబర్ 09 (పీసీడబ్ల్యూ న్యూస్):** వేములవాడ నియోజకవర్గంలోని లింగంపెల్లి గ్రామంలో మరణించిన "దుమాల నర్సయ్య", "మల్లమ్మ", ఫాజుల్ నగర్ లో మరణించిన "కొండవేణి నర్సయ్య" వేములవాడ పట్టణంలో మరణించిన "లింగాల భారతీ దేవి" కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గోస్కుల రవి, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్,వెంగళ శ్రీకాంత్ గౌడ్,మహేష్, లిక్కిడి మహేందర్,పర్వేజ్, దుమాల దేవయ్య, ఆదిరెడ్డి, రాజిరెడ్డి, రమేశ్ తిరుపతి,శ్రీనివాస్, శివ సామ లచ్చి రెడ్డి,సామ నరసింహ రెడ్డి, ఆకుల వెంకటేష్ ,చెరుకు దేవయ్య, నాగుల వేణుగోపాల్,బైరగోని అంజయ్య, రేగుల శంకరయ్య,కీసరి రామచంద్రం పురపాటి చంద్ర రెడ్డి,సిద్ధం రమేష్,పురపాటి శ్రీనివాస్ రెడ్డి,గడ్డం రాజేశం,దండవేణి మల్లేశం తదితరులు.



# కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అభయహస్తం పథకం అమలు చేయాలి

**- AYS రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య.**



**చిట్యాల, డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో పుల్ల మల్లయ్య మాట్లాడుతూ గత TRS ప్రభుత్వం హయాంలో దళితులకు ఉన్న సబ్సిడీ పథకాలు అన్ని రద్దు చేసి దళిత బందు పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో పట్టుదల కోసం ప్రతి దళిత కుటుంబానికి ఇచ్చి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళితులకు అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అభయ హస్తం పథకం ప్రవేశ పెట్టుతామని హామీ ఇచ్చారని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వం పరిపాలన కొనసాగించవట్టి సంవత్సరం అయి విజయోత్సవ సభలు జరుపుకుంటున్నారని చెప్పారు. గత ప్రభుత్వం హయాంలో రద్దు చేసిన దళితుల సబ్సిడీ రుణాలను పునః ప్రవేశపెట్టాలని , తక్షణమే అభయ హస్తం పథకం అమలు చేసి దళిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

# MRPS గ్రామ శాఖా నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు సన్మానం...



**అల్గునూర్, డిసెంబర్ 09 (పీసీ డబ్ల్యూ న్యూస్):** 8వ డివిజన్ అలుగునూర్ యందు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(MRPS) గ్రామ(డివిజన్) శాఖా అధ్యక్షులు సిరిసిల్ల శ్రీనివాస్, మరియు ఉపాధ్యక్షులు గా సిరిసిల్ల కృష్ణని, శాలువతో సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి కాల్వ మల్లేశం మరియు బుర్ర చంద్రమౌళి తొర్తి ప్రశాంత్ లు కలిసి శుభాకాంక్షలు తెలియజేసినారు.

# యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు ఘనంగా సన్మానం



**బీర్కూర్, డిసెంబర్9(పీసిడబ్ల్యూ న్యూస్):** కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని నూతనంగా ఎన్నుకో బడినటు వంటి కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు. వర్ని , చందూర్,మోస్రా, బీర్కూర్ బాన్సువాడ మండలాల అధ్యక్షులను ఘనంగా సన్మానించిన మాజీ జెడ్పిటిసి ద్రోణవల్లి సతీష్. మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారాచూట్ అలోవెరా హెయిర్ ఆయిల్ సరళమైన ఎంపిక




**వరంగల్, డిసెంబర్9(పీసిడబ్ల్యూ న్యూస్):** పారాచూట్ అడ్వాన్స్డ్ అలోవెరా ఎన్రిచ్డ్ కోకోనట్ హెయిర్ ఆయిల్ అనేది అలోవెరా యొక్క కండిషనింగ్ పవర్, కోకోనట్ బేస్డ్ హెయిర్ ఆయిల్ పోషణను మిళితం చేసి చింపిరిని నియంత్రించడానికి, జుట్టును మృదువుగా చేయడానికి జిడ్డు లేని సరళమైన ఎంపిక అని ఆ సంస్థ ప్రతినిధులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ వివాహ వేడుకల్లో శిరోజాలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా స్టైల్గా చేయడానికి, అది మృదువుగా, సరైన విధంగా నిర్వహించదగినదిగా ఉండటం చాలా అవసరం అన్నారు. అయితే, శీతాకాలం రావడం, రకరకాల కార్య క్రమాల కోసం స్టైలింగ్ సాధనాలను ఉపయోగించడం వలన జుట్టు పొడిబారడం, చిట్లిపోవడానికి దారితీసే అదనపు ఒత్తిడిని ఎదుర్కోవచ్చున్నారు. వేడుకలు దగ్గరపడుతున్న కొద్దీ, జుట్టుకు అదనపు జాగ్రత్తలు తీసు కోవడం చాలా ముఖ్యం అన్నారు. అందుకోసం క్రమం తప్పకుండా చేసే సాధారణ హెయిర్ ఆయిల్ రొటీన్కు మించింది లేదని, దాని కంటే ఏదీ మెరుగ్గా పని చేయదన్నారు. మార్కెట్లో వివిధ రకాల నూనెలు అందుబాటులో ఉన్నందున, జుట్టుకు పని చేసే పదార్థాలతో ఒకదాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యం అన్నారు.

# బీసీలకు రాజ్యాధికారమే పరమావధిగా ముందుకు..

● స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల రాజ్యాధికారం కోసం రాష్ట్ర వ్యాప్త పర్యటన.. ● దాసు సురేశ్, వ్యవస్థాపక అధ్యక్షులు - బీసీ రాజ్యాధికార సమితి





**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఊరికి ఒకరు కలిసి వస్తే రాష్ట్రంలో, దేశంలో రాజకీయ పార్టీలకు బీసీల పట్ల అనివార్యత సృష్టిస్తామని., ఇంటికొకరు కలిసి వస్తే రాజ్యాధికారాన్ని అట్టడుగు వర్గాల చేతిలో బహుమతిగా అందిస్తామని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ పిలుపునిచ్చారు.. బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ ముదిగొండ శ్రీనివాస్ నేతృత్వంలో సిద్ధిపేట లోని మార్కండేయ స్వామి భవన్ నందు నిర్వహించిన జిల్లా వ్యాప్త ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశానికి దాసు సురేష్ ముఖ్య అతిధిగా విచ్చేసారు. ప్రత్యేక ఆహ్వానితులుగా బహుజన ముక్తి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు దాసు రామ్ నాయక్, బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాసు సురేష్ మాట్లాడుతూ..అట్టడుగు వర్గాలు బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడకపోవడం వల్లనే అగ్రవర్ణాల అజమాయిషి కొనసాగుతుందని., అధికారం కోసం బీసీలు తిరగబడితే అనివార్యంగా అగ్రవర్ణాలు వారి కుర్చీలు ఖాళీ చేసే రోజు ఎంతో దూరంలో లేదని దాసు సురేష్ పేర్కొన్నారు.. అగ్రవర్ణాల ప్రజలు తమ వాటాను తాము అనుభవించుకుంటూనే బీసీ ఎస్సీ ఎస్టీల వాటాను కూడా అనుభవిస్తామనడం ఏ మేరకు సమంజసం ఉన్నారు.. ఇకపై అగ్రవర్ణాల వాటా అగ్రవర్ణాలు., అట్టడుగు వర్గాల వాటా అట్టడుగు వర్గాలు అనుభవించేలా సామాజిక న్యాయాన్ని సాధిస్తామన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఉపకరించే విధంగా తమిళనాడు తరహాలో రాష్ట్రంలో EWS రిజర్వేషన్ల అమలును రద్దు చేయాలని కోరారు. బీసీలు సమర్థమైన నాయకులను తయారు చేసుకోకపోవడం, నిర్ణయాలు జరిగే అసెంబ్లీ పార్లమెంటులలో ఈ వర్గాలు లేకపోవడం వల్లనే ఇటువంటి దారుణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. యువత మహిళలు రాజకీయాల్లోకి రానంతవరకు ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు.. ఈ పరిస్థితులను అధిగమించేలా ఇప్పటికే క్షేత్రస్థాయిలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ అన్ని జిల్లాలలో నాయకత్వ నిర్మాణాన్ని చేపట్టామని,యువ నాయకులను,మహిళలనుప్రోత్సహిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వారిని పోటీకి దింపనున్నామన్నారు. ఎటువంటి ప్రాతిపదిక లేకుండా అశాస్త్రీయంగా, అన్యాయంగా పార్లమెంటులో అగ్రవర్ణ ఆధిపత్య పార్టీల ఆమోదంతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు దొడ్డిదారిన పార్లముంటులో ప్రవేశించాయని, బహుజన ముక్తి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు దాసు రామ్ నాయక్ పేర్కొన్నారు. 103వ రాజ్యాంగ సవరణ ద్వారా 2019లో ప్రవేశపెట్టిన ఈ డబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ద్వారా నేడు అట్టడుగు వర్గాలకు విద్య ఉద్యోగ అవకాశాలు అందక యువత నైరాశంలోకి నెట్టబడి పరిస్థితులు దయనీయంగా మారాయన్నారు. 8 లక్షల పైబడిన సంపాదన ఉన్న బీసీ వర్గాలను క్రిమి లేయర్ గా అభివర్ణిస్తు వారిని రిజర్వేషన్లకు దూరం చేస్తూ 8 లక్షల సంపాదన ఉన్న అగ్రవర్ణ విద్యార్థులను మాత్రం కేంద్ర ప్రభుత్వం పేదవారుగా పరిగణించడం ఏ మేరకు సమంజసం అని బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ ప్రశ్నించారు? బీసీల ఓట్లను బయటకు పోకుండా కట్టడిచేసేలా వ్యూహాలను రచిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో సిద్దిపేట స్థానిక బీసీ నాయకులు ప్రొఫెసర్ కృష్ణ దయాసాగర్, ప్రొఫెసర్ నాగేశ్వరరావు, వాల్మీకి బోయ నాయకులు రాములు ముదిగొండ శ్రీనివాస్, యువ నాయకులు గుండు రవితేజ వెంకటేశం, సిద్దిపేట రజక సంఘం నాయకులు శ్రీనివాస్, వీరభద్ర, సంచార కులాల అధ్యక్షులు శంకర్, గంగపుత్ర నాయకులు రాజయ్య,,మార్క శ్రీనివాస్ గౌడ్, కనకయ్య రజక, తోట్ల పరచురాములు ముదిరాజ్, రిటైర్డ్ కానిస్టేబుల్ శ్రీశైలం వీరశైవ సంఘం నాయకులు ప్రశాంత్, సిరిసిల్ల ఇన్చార్జ్ నాగభూషణం, రైల్వే మాజీ ఉద్యోగి ఏలే బాబురావు, సిరిసిల్ల నాయకులు ఏలే బాలకృష్ణ, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఏరుకొండ హైమావతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భారత మురళీధర్ , యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిషోర్, కరీంనగర్ జిల్లా మహిళా ఇన్చార్జి సామలపల్లి లక్ష్మీ ,సీనియర్ మహిళా నాయకులు ప్రసన్న, జంగోని స్వరూప, బీసీ రాజాధికార సమితి వ్యవస్థాపక సభ్యులు దామర కొండ కొమరయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు జూలూరు రమేష్ గౌడ్, ఉత్తర తెలంగాణ కో-ఆర్డినేటర్ బుర్ర కుమార్ గౌడ్, బిసి నాయకులు సంతోష కురుమ, మహబూబ్నగర్ జిల్లా మాజీ సర్పంచ్ శాంతి నాయక్, యూత్ కోఆర్డినేటర్ సాయి, కామారెడ్డి జిల్లాసోషల్ మీడియా ఇంచార్జి రవీందర్ పాల్గొన్నారు.

# మీలో ఒకడిని, నిత్యం అందుబాటులో ఉంటా...

- ముఖ్యఅతిథిగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య
- నియోజకవర్గాన్ని అభివృద్ధి చెందిన నియోజకవర్గంగా చేయడమే నా లక్ష్యం
- స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల ఋణం తీర్చుకోలేనిది
- ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి
- కాంగ్రెస్ పాలనలో వరంగల్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతుంది
- రెండేళ్లలో వరంగల్‌కు ఎయిర్పోర్ట్
- దేవునూర్ గుట్టను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి కృషి చేస్తా
- గత ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేసింది
- గత బిఆర్ ఎస్ పాలనలో వరంగల్ అభివృద్ధి కుంటుపడింది
- కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- మనం సమిష్టిగా ఉందాం కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసుకుందాం







**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేను మీలో ఒకటినని, మీ సేవకుడిగా నిత్యం అందుబాటులో ఉంటానని, నాకున్న ఏకైక ఎజెండా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలలో భాగంగా మడికొండలోని సత్య సాయి కన్వెన్షన్ హాల్లో ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధ్యక్షతన నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో నన్ను ఎల్లప్పుడూ ఆశీర్వదించి అక్కున చేర్చుకుంటున్న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎంత చెసిన, ఎం చేసిన తక్కువేనని తెలిపారు. ఈ గడిచిన సంవత్సర కాలంగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని, అందులో భాగంగానే నియోజకవర్గ అభివృద్ధికి రూ. 750కోట్ల విలువైన పనులకు మంజూరు తీసుకువచ్చానని తెలిపారు. మొత్తం 745కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు తీసుకువచ్చానని, త్వరలోనే టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇంకా ఆర్ అండ్ బీ శాఖ నుండి 125కోట్లు, పంచాయతీ రాజ్ శాఖ నుండి 120 కోట్లు, చిల్పూర్, వేలేరు మండల తహసీల్దార్ కార్యాలయల నిర్మాణానికి మంజూరు రావాల్సి ఉందని, వేలేరు, రఘునాథపల్లి మండలలో జూనియర్ కళాశాలలు రావాల్సి ఉందని వీటికి కూడా త్వరలోనే మంజూరు తీసుకువచ్చే బాధ్యత నాదని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7నాటికి సంవత్సరం పూర్తి అవుతుందని, ఈ సంవత్సర కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మూడు అద్భుత విజయాలు సాధించిందని తెలిపారు. కానీ ప్రతిపక్షాలు కాంగ్రెస్ పార్టీపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. అధికారం కోల్పోయమని బీఆర్ఎస్ పార్టీ, అధికారంలోకి రావాలని బీజేపీ పార్టీలు అసత్యాలు, తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలను సాక్ష్యాలతో నిరూపించడానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. అందులో మొదటిది వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని రాష్ట్రంలో ఒక్క ఖరీఫ్ సీజన్ లోనే 66లక్షల 70వేల ఎకరాలలో వరి సాగు చేసి 1కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల దన్యాన్ని పండించినట్లు ఇది ఆల్ టైం రికార్డ్ అని వెల్లడించారు. కాళేశ్వరం నీళ్ల లేకుండానే ఇంత పెద్ద ఎత్తున వరి ధాన్యం పంట దిగుబడి సాధించామని ఇది కదా కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన విజయం. రెండవది ఒక ఏడాదిలోనే 25లక్షల 35వేల 964మంది రైతులకు రూ. 20వేల 617కోట్ల పంట రుణాలను మాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, ఇది నిజం కదా అని ప్రశ్నించారు. మూడవది ఒక సంవత్సరంలోనే 55వేల 143 ఉద్యోగ నియామకాలు చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదేనని వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వం గత 11ఏళ్లుగా తెలంగాణ రాష్ట్రానికి చేసింది ఏమి లేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 10ఏళ్లలో విచ్చలవిడిగా అధికార దుర్వినియోగానికి పాల్పడి, భూ కబ్జాలకు పాల్పడి వేల కోట్ల ఆస్తులు సంపాదించారాని ఆరోపించారు. ఒక్క కల్వకుంట్ల కుటుంబంలోనే కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీష్ రావు, సంతోష్ రావు లకు రాజకీయ పదవులు వచ్చాయని, రాజకీయంగా పదవులు వస్తే పరవాలేదు కానీ ఆ పదవులను అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా ప్రజా ధనాన్ని దోచుకున్నారని అన్నారు. 2014కు ముందు మీ ఆస్తులు ఎంత ఇప్పుడు మీ ఆస్తులు ఎంత అనేది బయటట్టే దమ్ముందా అని సవాల్ విసిరారు. నా 30ఏళ్ల రాజకీయ జీవితంలో ఒక్క పోలీస్ కేసు కూడా లేదని అన్నారు. కేటీఆర్ మాటిమాటికీ నేను జైలుకు వెళ్తా అంటున్నారని అవినీతికి పాల్పడక పోతే జైలుకు ఎందుకు వెళ్తారని ప్రశ్నించారు. మనందరం కలిసికట్టుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే కాకుండా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్న పాలన ప్రజా పాలనను కాపాడుకోవాలని సూచించారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ సమగ్ర అభివృద్ధికి 5వేల కోట్లు మంజూరు చేశారన్నారు. ఎన్నో ఏళ్ల కల రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మామునూరు ఎయిర్ పోర్ట్, మెగా టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుకు అడుగులు పడ్డాయని గుర్తు చేశారు. తాను ఎంపీగా ఉన్నప్పుడు ఈ అభివృద్ధి కార్యక్రమాలు జరగడం ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు.గత బిఆర్ఎస్ పాలకుల నిర్లక్ష్యం వల్లే వరంగల్ అభివృద్ధి కుంటుపడిందని ఎంపీ డాక్టర్ కడియం కావ్య తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఏనాడు వరంగల్ అభివృద్ధి గురించి కేంద్ర ప్రభుత్వాన్ని కోరిన దాఖలాలు లేవని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం వరంగల్ నగరాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేసి చూపిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి తన బాధ్యతగా ఢిల్లీకి వెళ్లి కేంద్ర ప్రభుత్వాన్ని అనేకసార్లు సిఎం రేవంత్ రెడ్డి గారు కలిసి నిధులు మంజూరుకు కృషి చేస్తున్నారని వెల్లడించారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందాల్సిన వరంగల్ నగరాన్ని పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కేవలం ఎనిమిది ప్రాంతాలకే పరిమితం చేశారని విమర్శించారు. జిల్లాలో అనేక ప్రాంతాలతో పాటు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని దేవుని గుట్టలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసుకుందామన్నారు. కాంగ్రెస్ పాలనలో వరంగల్ నగరం టూరిజం హబ్ గా చేసుకోబోతున్నామని తెలియజేశారు. నష్కల్ నుండి హసన్ పర్తి, నష్కల్ నుండి చింతలపల్లి వెళ్ళే రైల్వే బైపాస్ లైన్ కారణంగా అనేక మంది రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఎంపీ తెలిపారు. బీ ఆర్ఎస్ పాలనలో విద్యా రంగం పూర్తి నిర్లక్ష్యానికి గురైందన్నారు. కనీసం వైస్ ఛాన్సర్ నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. కాకతీయ యూనివర్సిటీ ప్రస్తుత పరిస్థితి అధ్వానంగా ఉందన్నారు. ఇటీవల ఎమ్మెల్యేలతో కలిసి సమావేశం అవడం జరిగిందని త్వరలోనే కాకతీయ యూనివర్సిటీ ప్రక్షలన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నా పుట్టినిల్లు అని ఎంపీ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో నన్ను మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించిన స్టేషనపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల తన వంతు సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని ఎంపీ తెలిపారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ, దేవాలయ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ, మండల అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

● తెలంగాణ ప్రజల కలనేరేవేర్చిన తల్లి సోనియమ్మ ● మాజీ ఎమ్మెల్యే మొలుగూరు బిక్షపతి ● పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్




**పరకాల, డిసెంబర్ 8 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణం లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ 79 వ జన్మదిన వేడుకలు సోమవారం రోజున కేక్ కట్ చేసి పాలభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల కోరిక ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చినందుకు, తెలంగాణ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని తెలుపుతూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కోసం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఆరు గ్యారంటీల హామీ అమలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ తెలంగాణ అభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. అనంతరం సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి,పరకాల మండల అధ్యక్షుడు కటుక్కురి దేవేందర్ రెడ్డి, నడికూడా మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్,మాజీ జడ్పీటీసీ పాడి కల్పనదేవి,మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి, కౌన్సిలర్లు మడికొండ సంపత్, పసుల లావణ్య రమేష్ నలెల్ల జ్యోతి అనిల్ కుమార్, మార్క ఉమారఘుపతి,మీడియా ఇంచార్జీ దార్న.వేణుగోపాల్, సమన్వయ కమిటీ సభ్యులు చిన్నల గోనాదు, ఎండి రంజాన్ అలీ, మడికొండ శ్రీనివాస్,ఎండి.జాఫర్ రిజివి, మెరుగు శ్రీశైలం,చందుపట్ల రాఘవరెడ్డి, పబ్బా శ్రీనివాస్,దుబాసి వెంకటస్వామి, ఉడుత సంపత్, బొమ్మకంటి చంద్రమౌళి, పసుల విజయ లక్కం వసంత దాట్ల కోమల కుక్కిరాల స్వాతి దామ రజని రుద్రమ్మ బండారి కృష్ణ, గొటే రమేష్,వెల్దండ సురేష్ కుమార్,బొచ్చు శ్రీధర్,సోషల్ మీడియా ఇంచార్జీ గడ్డం శివ, ఏకు బొబ్బిలి బొచ్చు జెమిని, మచ్చ సుమన్ తిరుపతి రావు మరియు పరకాల దుప్పటి రాజేష్ పాల్గొన్నారు.

## సోనియా గాంధీ జన్మదిన వేడుకలో మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్



**సీరోలు, డిసెంబర్ 09:(పిసిడబ్ల్యూ న్యూస్):** మండలం కొత్తూరు (సి) గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదిన వేడుకలలో మహబూబాబాద్ వ్యవసాయమార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ.సందర్భంగా చైర్మన్ సుధాకర్ నాయక్ కేక్ కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ప్రసాదించిన దేవత సోనియాగాంధీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మలిశెట్టి వేణు, పార్టీ నాయకులు పగడాల క్రిష్ణా రెడ్డి, దయ్యాల బాబు గౌడ్ రాయభారపు వినయ్.మలిశెట్టి సంపత్.సౌడం కర్ణ. జాటోతు సుజాత శంకర్.రామ్.మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## బెజ్జంకి పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 09(పీసీడబ్ల్యూ న్యూస్):** బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ శివారులో వాహనాల తనిఖీ చేపట్టిన బెజ్జంకి పోలీసులు. డ్రైవింగ్ లైసెన్సు, సంబంధిత డాక్యుమెంట్లు, ఓవర్ లోడ్ తో వెళ్తున్న లారీలు, ఇతర వాహనాలకు తనిఖీ చేసిన బెజ్జంకి పోలీసులు. సరైన పత్రాలు అధిక లోడుతో వెళ్తున్న లారీలపై జరిమానా విధించిన బెజ్జంకి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కూడా నిర్వహించడం జరిగింది పట్టుబడిన ఒకరిపై కేసు నమోదు

# తిమ్మాపూర్ మండలంలో సర్పంచ్ల ముందస్తు అరెస్ట్

**● ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలు ముగిసే లోపు సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోతే రాష్ట్రం లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాల నిర్వహిస్తాం ● Sc, St తాజా మాజీ సర్పంచులు జిల్లా అధ్యక్షుడు మేడి అంజయ్య**



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, డిసెంబర్ 09(పీసీడబ్ల్యూ న్యూస్):** పెండింగ్ బిల్లులు పోరాటం తెలంగాణ రాష్ట్రంలో 2019 – 2024 కాలవ్యవధిలో సర్పంచులుగా కొనసాగి రాష్ట్రవ్యాప్తంగా బిల్లులు అందని సర్పంచులు నేడు ఛలో అసెంబ్లీ కార్యక్రమం పిలుపునిచ్చి మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇవ్వాలి అనే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. Sc, st తాజా మాజీ సర్పంచులు జిల్లా ఆధ్యకుడు మరియు నస్తులపూర్ సర్పంచ్ రావుల రమేష్,నేదునూరి సర్పంచ్ వడ్లూరు శంకర్, మల్లాపూర్ సర్పంచ్ మామిడి సతీష్ ను అక్రమంగా అరెస్టు చేసి తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపులు చేస్తున్నది అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం TSను TGగా మార్చడానికి 2700 కోట్లు ఖర్చు చేయడం జరిగింది కానీ కేవలం 1300 కోట్లు ఉన్న సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య,గ్రామపంచాయతీలలో వీధిలైట్ల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, వైకుంఠధామం, మనఊరు – మనబడి, పల్లెప్రగతి, గ్రామపంచాయతీల భవన నిర్మాణాలు,మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యంతో గ్రామ పంచాయతీ గ్రామ పంచాయతీ ప్రజలతో చేపట్టి తెలంగాణ గ్రామ పంచాయతీలను దేశంలోనే ఆదర్శవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో మా వంతు కృషి చేయడం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టి ప్రజలతో, గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమై గ్రామాలను ఆరోగ్యవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడం జరిగింది. ప్రభుత్వం నుంచి నిధులు సరైన సమయంలో అందకపోయినా సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయాలి, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే క్రమంలో సొంత డబ్బులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం వలన సరైన సమయంలో బిల్లులు రాక సర్పంచులు అప్పుల పాలయ్యారని అన్నారు.. ఈ క్రమంలో ప్రభుత్వం నుండి మేము అధికారంలో ఉన్నప్పుడు గాని, మా పాలకమండలి గడువు ముగిసి పది నెలలు కావోస్తున్నాగాని ఇప్పటికీ మా యొక్క పెండింగ్ బిల్లులు అందగా 12,769 గ్రామపంచాయతీల సర్పంచుల యొక్క బాధలు వర్ణనాతీతం.పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు అందక గ్రామాలలో అస్తవ్యస్తమౌతున్న పారిశుద్ధ్య నిర్వహణ వ్యవస్థను చూసి మా మనసులు చలించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణకు హరితహారం అనే పేరుతో ప్రతిష్టాత్మకంగా నాటిన మొక్కలకు నీరు పోసే నాధుడు లేక మొక్కలు విలవిలలాడుతున్నాయి. గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు చేసి ఖర్చుపెట్టిన సర్పంచులు బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇట్టి విషయమై అధికారులకు,ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించినా ఫలితం శూన్యం. దేశానికి పట్టుకొమ్మలైన గ్రామపంచాయతీలను అభివృద్ధి పరచడంలో భాగస్వామ్యులమైన మా సర్పంచుల ప్రధాన డిమాండ్లు తెలిపారు. గ్రామపంచాయతీలలో సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లులు మొత్తం వెంటనే చెల్లించాలి.బిల్లులు అందక ఆత్మహత్యలు చేసుకుని మరియు విధి నిర్వహణలో మరణించిన సర్పంచ్ కుటుంబాలకు ప్రభుత్వం 25 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ఆయా కుటుంబాలను ఆదుకోవాలి.గ్రామాలలో ప్రస్తుతం సర్పంచులు లేనందున ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కమిటీలలో మాజీ సర్పంచులకు స్థానం కల్పించాలి.గ్రామాలలో చేసిన అభివృద్ధి పనులకు సర్పంచులు చేసిన అప్పులు తీర్చలేక వ్యక్తిగత ఆస్తులు అమ్ముకొని అవస్థలు పడుతున్న మాజీ సర్పంచులను వారి కుటుంబాలను ఈ ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. డిసెంబర్ 2024 నెల చివరి వరకు బిల్లులు చెల్లించకపోతే డిసెంబర్ నెలలో నిరాహార దీక్షకు సైతం వెనకాడమని తెలిపారు.

# మాలలకు ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ వర్గీకరణను జాప్యం చేస్తున్న రేవంత్ రెడ్డి

**ఎస్సీ వర్గీకరణ అమలు కోసం పోరాటమే మార్గం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ**



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, డిసెంబర్ 09(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: ఎస్సీ వర్గీకరణను అమలు చేసి దేశంలోనే తెలంగాణను తొలి రాష్ట్రంగా నిలబెడుతామని అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మాటను వంద రోజులు గడిచినా నిలబెట్టుకోలేదని అన్నారు.గన్నేరువరం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం రామంచ సంపత్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కమిటీని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షునిగా రేపాక బాబు ఉపాధ్యక్షులుగా కల్లెపల్లి సురేష్ మాదిగ,మండల ప్రధాన కార్యదర్శిగా రామంచ సతీష్ మాదిగ,మండల కార్యదర్శిగా బండపల్లి మనోహర్ మాదిగ,మండల సంయుక్త కార్యదర్శిగా వెదిర రాజకుమార్ మాదిగ లను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ హాజరై మాట్లాడుతూ "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావడం లో జాప్యం చేస్తున్నారని అన్నారు. కొంత మంది మాల ఎంఎల్ఏలు కాంగ్రెస్ పార్టీ విధానాన్ని , రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రకటనను , చేవెళ్ళ డిక్లరేషన్ ను ధిక్కరించి మాట్లాడుతున్న వారిని కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయడం లేదు అని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి,కేఆర్ నాగరాజులు పెడుతున్న సభల వెనుక ముఖ్యమంత్రి ప్రొత్బలం ఉందని అన్నారు. మాలల మాట విని ఎస్సీ వర్గీకరణ లేకుండానే టిచర్ ఉద్యోగాలు భర్తీ చేసి రేవంత్ రెడ్డి మాదిగ జాతికి ద్రోహం చేశాడని అన్నారు. అసెంబ్లీలో ఇచ్చిన మాటకే కట్టుబడి లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగ ప్రజల్లో విశ్వాసం కోల్పోయడని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరో పోరాటానికి మాదిగ ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కనకం అంజిబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గన్నేరువరం మండల ఇన్చార్జితూనికి వసంత్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులుమాతంగి అనిల్ మాదిగ, ఏఎంసి డైరెక్టర్ కవ్వంపల్లి రాజయ్య మాదిగ,కవ్వంపల్లి మునీందర్ మాదిగ,కల్లేపల్లి కొమురయ్య మాదిగ, వేదిరే రాజయ్య మాదిగ,బొడ్డు శ్రీనివాస్ మాదిగ,ఆలువల సంపత్ మాదిగ,అలువాల అనిల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న రైతులకు అవగాహన సదస్సు, గడ్డి మందుల పంపిణీ



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, డిసెంబర్ 09 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ రోజు మొగిలిపాలెం లో అఖిల భారత మొక్కజొన్న పరిశోధన కేంద్రం మరియు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు సంయుక్తంగా జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా జీరో tillage మొక్కజొన్న పంట మీద అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. జి. మంజులత గారు జీరో tillage మొక్కజొన్న సాగు విధానాన్ని రైతులకు తెలియచేశారు. మండల వ్యవసాయ అధికారి సురేందర్ గారు పంపిణీ చేసిన గడ్డి మందులు సకాలంలో స్ప్రే చేసి గడ్డి ని నివారించుకొని అధిక దిగుబడులు సాదించాలనీ సూచించారు అలాగే వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు జీరో tillage మొక్కజొన్న పంటకు అనువైన రకాలు, ఎరువుల యాజమాన్యం, చీడ పీడల యాజమాన్యం మరియు వ్యవసాయంలో సమాచార సాంకేతిక సాధనాల వినియోగం మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం, కరీంనగర్ శాస్త్రవేత్తలు డా. పి. మధుకర్ రావు, డా. డి. శ్రావణి మరియు అగ్రికల్చర్ ఆఫీసర్ డి .పద్మ మరియు వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ మరియు రైతులు పాల్గొన్నారు. వంద ఎకరాలకు గడ్డి మందులు పంపిణీ చేశారు

# కనుల పండువగా పంబా ఆరట్టు మహోత్సవం





**నర్సంపేట, డిసెంబర్ 09(పీసీడబ్ల్యూ న్యూస్):** స్వామియే శరణం అయ్యప్ప నామ స్మరణతో మారు మోగిన నర్సంపేట రహదారులు.భారీ ఎత్తున తరలి వచ్చి పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు భక్తులు ప్రజలు గత 21 ఏండ్లుగా నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా జరుగుతున్న మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నర్సంపేటలో జరుగుతున్న మహోత్సవం "పంబా ఆరట్టు శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి "పంభాఆరట్" మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన ప్రధాన అర్చకులు గురుస్వామి బ్రహ్మ శ్రీ. వెంకటేశ్వర శర్మ అభిషేక పూజా కార్యక్రమాన్ని నిర్వర్తించిన పెద్ది సుదర్శన్ రెడ్డి అంగరంగ వైభవంగా జరిగిన ఈ అభిషేక పూజను తిలకించడానికి మాదన్నపేట చెరువు వద్దకు వేలాదిగా తరలివచ్చిన భక్తులు.మాదన్నపేట కట్టపై నిర్వహించిన అయ్యప్ప స్వామి వారి జల క్రీడలు.పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా మహా అన్నదాన కార్యక్రమం. పంబా ఆరట్టు మహోత్సవాన్ని విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి పేరుపేరునా నా ధన్యవాదాలు – మాజి శాసన సభ్యులు పెద్ది.ఈ పూజాభిషేకాన్ని నర్సంపేట ప్రాంత ప్రజల శ్రేయస్సు కొరకు అంకితమిచ్చిన మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి .ఈ మహోత్సవంలో జెడ్పి మాజీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న చైర్మన్ మున్సిపల్ వైస్ చైర్మన్ మాజి ఎంపిపిలు,మాజి జెడ్పిటిసిలు మాజీ ఎంపిటిసిలు,మాజి సర్పంచ లు కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు,అయ్యప్ప స్వాములు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక..



**చిట్యాల, డిసెంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల్లోని వెంచరామి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన చిట్యాల మండల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దొడ్డి శంకర్ మాదిగ ఆధ్వర్యంలో కమిటీ ఎన్నిక. వేయడం జరిగినది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్ పి జిల్లా నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ హాజరై మాట్లాడుతూ ఆగస్టు 1 న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకనుక్కునంగా ఎస్సీల వర్గీకరణ చేయకుండా మాలలకు కొమ్ముకాస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మరో పోరాటానికి సిద్ధం కావాలిమంద కృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగలు చేస్తున్న 30 సంవత్సరాల పోరాటానికి సుప్రీంకోర్టు తీర్పు ద్వారా విజయం అందిన నేపథ్యంలో వర్గీకరణ జరిగితే మాదిగలకు రావాల్సిన రిజర్వేషన్ వాటా వస్తుందని మాదిగలంతా ఆశతో ఎదురుచూస్తున్న తరుణంలో ఎస్సీల వర్గీకరణ చేయకుండా జాప్యం చేస్తూ ఉద్యోగాల భర్తీ చేస్తూ మాలలకు రిజర్వేషన్ వాటాను ఎక్కువ దోచిపెడుతూ మాలలకు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కొమ్ము కాస్తుందని ఎం ఎస్ పి జిల్లా నాయకులు నేరెళ్ల ఓదెలు మాదిగ ప్రభుత్వం పై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామఅధ్యక్షులు అక్కపాక రమేష్ మాదిగ ఉపాధ్యక్షులుగా కల్లెపెల్లి సదయ్య మాదిగ ప్రధాన కార్యదర్శి అక్కపాక చంద్రయ్య మాదిగ.. సహ కార్యదర్శిగా కళ్ళపెల్లి దుర్గయ్య మాదిగ. ప్రచార కార్యదర్శిగా బుట్ల శంకర్ మాదిగ. కోశాధికారిగా కళ్ల పెల్లి పోశయ్య మాదిగ ముఖ్య సలహాదారులు. బూడిద రాజేంద్ర మాదిగ. సంయుక్త కార్యదర్శిగా కళ్ళేపల్లి నరేష్ మాదిగ కళ్ల పెల్లి కొమురయ్య మాదిగ తోకల యుగంధర్ మాదిగ అల్లూరి రాజు మాదిగ సాయి కిరణ్ మాదిగ లు పాల్గొని ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎమ్మెస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సోనియా గాంధీ పుట్టినరోజు సంబరాలు

**- టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్**



**నర్సంపేట, డిసెంబర్ 09(పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ నేతలతో కేక్ కటింగ్ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిన తల్లి విద్యార్థుల కోసం, నిరుద్యోగ యువత కోసం,పేదల కోసం, యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చారు అని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్, ఓర్సు అంజలి అశోక్, ములకల వినొద సాంబయ్య, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకూబ్ రెడ్డి, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, చిలుకూరి జ్యోతి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ పద్మ భాయ్ ముఖ్య కార్యకర్తలు గాజుల రమేష్, లాక్కార్స్ రమేష్, పంబి వంశీకృష్ణ, చిప్ప నాగ, నాడం నగేష్, మోటం రవి కుమార్, ములుకల మనిష్, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, బాణాల శ్రీనివాస్, ముత్తినేని వెంకన్న, ఓర్సు సాంబయ్య, కంచు రవి, పొన్నం నరసింహారెడ్డి, కొయ్యడి సంపత్, మహమ్మద్ బాబా, ఓర్సు శ్రీను, ఆలకుంట నాగులు, దేవన్ల రాంబాబు, గిరిగాని రమేష్, రామగోని శ్రీనివాస్, దండం రతన్ కుమార్, బొంత రంజిత్, జన్ను మురళి, బిట్ల మనోహర్, తక్కెలపల్లి ఉమాదేవి,వేల్పుల శ్రీలత, లక్కాసు రజిత, బాణాల ప్రసన్న, వజిన పెల్లి శారద, గుణ గంటి సునీత, దేశి లక్ష్మి, కోతి మమత, సూరం సాంబలక్ష్మి, కల్పన, వరంగటి విక్రమ్ సాయి దేశి సాయి పటేల్, తదితరులు పాల్గొన్నారు.